TIGHT BINDING BOOK

# brown book

UNIVERSAL
LIBRARY
OU_206231
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Accession No.

should be returned on or before the date last marked below

గ్రంథ మండలి 31 32

# సిద్ధాంత కల్పవల్లి

మూలము

శ్రీ సదాశివేంద్ర సరస్వతి స్వామి

అనువాదము

శ్రీ చిట్టి పురుషోత్తమ సోమయాజీ శర్మ

సాధన గ్రంథమండలి. తెనాలి.

1949 వెల 1-0-0

హక్కులు అనువాదకులవి

విరోధి విజయ దశమి

తొలి ముద్రణ 1000 కాపీలు

కల్యాణీ ప్రెస్ తెనాలి—9—49

# పీఠిక

"ఏకః స్వాదు న భుంజీత" యను నానుడి ననుసరించి మన పూర్వులు పరిపూర్ణతను తామందుకొనుటయేగాక సద్దానిని తోటి సోదరులకు సయితము అందఁజేయుట ముఖ్యకర్తవ్యమని తెలిసిన మహర్షి పురుషులు. సర్వతోముఖమగు నా పూర్ణత నొందిన మన ప్రాచ్యదేశము తరతరములనుండి కృషిఁజేసి మిన్నంటు నౌన్నత్యము నొందియున్నది. అయినను బాశ్చాత్యులు మాత్రము ఈ ప్రాచ్యఖండవాసుల యాధ్యాత్మిక తత్త్వ విషయములకుఁ జెందు సారస్యమున్నను వాని ఫలితములను మాత్రమే జూరఁగొని కొనియాడుచుండిరి.

మాక్సుముల్లరు మహాశయుడు 18[illegible] సంవత్సరమున కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయమున నుపన్యసించుచు ఈ హిందూ దేశమును —

"If I were asked under what sky the human mind has most fully developed of it's choicest gifts, has most deeply foundered over the greatest problems of life, and has found solutions of some of them which well deserve the attention of those who have studied Plato and Kant I should point to India."

అని కొనియాడెను.

ఆధ్యాత్మిక తత్త్వములయందుఁ దిరుగాడు వారికీ హిందూ దేశ మెందు ముందంజ వేసెనని గుర్తించునట్లు రాజకీయాది విషయముల పరివిహారములు సలుపు తత్త్వవేత్తలందు సైతము ఈ హిందూ దేశమునందే విజయ పతాకము

లెగిరెనని తెలియుచున్నట యీవంతయు నతిశయోక్తి గాక సహజోక్తియై యొప్పును. అంతర్జాతీయ నాయకుఁడో యనఁ జెల్లు భారతప్రధాని నెహ్రూపండితు దండాల కీ కాలపు గురుతు తునక.

అటు మనపూర్వు లనేక వేలసంవత్సరములకు పూర్వమె సల్పిన యపూర్వమగు కృషియు సంస్కృతమను భద్రపేటికయం దిమిడి యుండుట నాపేక్షను పెరుగను, యందలితత్త్వములరయను తెలియుచుఁ గొందఱు భాషనుమృత భాషయందురు. మరికొంద రాధునికులు మూఁగుకులవలెఁ దోప నిన నేవగింతురు. ఎవఁడేని యొకజీవి ప్రాణప్రయాణ సమయమున నుండెనేని యాతని ముఖ్యబంధువు లాతనిను యాశలు వీడక వాని వాని యుద్దేశములనై వ్యయప్రయాస ములకును వెనుకవక యతిసంరంభమునఁ గృషిఁ జేయుదురు. ప్రాతివేశికులు మాత్ర మాజీవిని చిరమృతుఁడని దృఢవిశ్వాస మునఁ బలుకుచుందురు. ఏల? మొదటివర్గమువారి కాజీవియం దనురాగమును, రెండవ వర్గము వారల కా యనురాగము లేకుండుటయు నిందుకు సిద్ధాంతములుగా నుండ నోపును. ఆజీవి యవసాన మీయుభయ వర్గముల వారి యనురాగా ననురాగవశము గాకఁ గాల పరతంత్రమై యుండునని యుభయ వర్గముల వారునుఁ దెట తెల్లముగఁ దెలిసిన తత్త్వ మిట్టిదే. వారి నిర్ణయమున కటునిటు జరుగునెడ నా తత్త్వమును వారిరువురు నెలుఁగెత్తి వివరింతురు. ఇట్లు సంస్కృతభాషా మృత వాదులునుఁ దదితరులును నిర్వివాదముగ సద్దానిఁ జదువ వలె ననుటయు నొకవింత.

ఒక వాఙ్మయమునందలి యంశములను వేఱొక వాఙ్మయమునకుఁ దోడ్తెచ్చుట, యట్టి యుద్యమములఁ దాఁటితేఁగిన వారలని పేరొందిన యనువాదకులకు సైత మంత సులభ సాధ్యము నొప్పదు. భాష నుపయోగించు జనులు నివసించు దేశకాలాది సన్నివేశ విధానమును వ్యక్తిగతములగు మానస వృత్తుల నాధారముగఁ గొని యంకురించునది. అందున నొక్కొక్కభాషకుఁ గొన్ని Idioms and phrase మొదలగు వాక్యనిర్మాణ విధానములు నా యా భాషలకు బ్రత్యేకములు. పై దేశకాలాది సన్నివేశము మొదలగునవి యెల్ల దేశములం దెల్లవేళ లొక్కటిగ నుండునవి కావు. కాన భాషల ప్రసిద్ధియును సర్వసాధారణముగఁ గాక నొక్కొక తీరున నుండును. అంతః కాలమున గొన్నియంశములను భాష వెల్లడింప నేరదన లేము. ఒకయంశము నొక్కభాష యేతీరున వెల్లడించునో యదేతీరున భాషాంతర మా యంశమును వెల్లడింపఁ జాలదనిమాత్రము నిస్సందేహముగాఁ జెప్పజాలుదుము. భాష కొన్నియంశములనే వెల్లడింపలేదన్నను— చాలు, వెల్లకు, వెల్లను మొదలగునవి తినునప్పుడు మనము తెలియు సూక్ష్మభేదములను — ఎట్లనుట మానవ కులమునకుఁ గాని యవి యుపయోగించు జంతువులకు భాషలకుఁ గాని తెలుపఁ దేఁడాలను. మనభాషలు వెల్లడింపఁ జాలకుండుట కేమి? మన భాషలకన్నిటికిని మూలభూతమై మూర్తీభవించిన చతురాననుఁ డే తలఁచునంతనే కనురెప్పపాటు కాలమునఁ జిత్రవిచిత్రములగు నుల్లోకములనుఁ బ్రసవింపఁ జాలిన తల్లి వాగ్దేవియుఁ బై మాధుర భేదములనుఁ

దాగుర్తించుచుఁ దానిం దెలుపఁ జాలిన పదమునుఁ గననేరక దిక్కు-దిక్కులఁ జూచునని మనకుఁ దెలియని విషయమా !

ఇది యిట్టులుండ భారతీయ సంస్కృతియను పెన్నిధిని సంస్కృతమను భద్రపేటికతోడన వారసులగు మనకందఁ జేసిన పూర్వులు నిరుపమాన మగు పూర్ణతను తామంది యితరులకు నందఁజేసిరనుట జగద్విదితము. ఆపెన్నిధిని సంపూర్ణసారముతో నేభాషయైనఁ గొనిపోవుట దుష్కరము. అటు గొనిపోవుట సుకరమగునేని యాభాషావిషయమున నిపుడు బయల్వెడలిన — మృతభాష, కాదు — అను వివాదమున కేమాత్రము తావుండదు. ఎన్నియో శతాబ్దములకుఁ బూర్వమే దివంగతమయి యుండెడిది. ఇంతకు నిప్పుడావివాద విషయ మీమాంసనువాదకులను నాడీనిదాననిపుణుల నిర్ణయమునఁ జేవలసియున్నది.

"ప్రకృత సిద్ధాన్త కల్పవల్లి యను గ్రంథమున కనువాదకులు శ్రీ శర్మగారు వైద్యమున సిద్ధహస్తులను సంశిమును నిర్ణయించు చాతుర్యము ఛాత్రవర్గమునకుఁ గాక ప్రత్యేక వ్యక్తులకుండఁ జాలదు. ఈ మూల గ్రంథము రచియించిన సదాశివేంద్ర సరస్వతి — సదాశివ బ్రహ్మేంద్ర సర్వతి యను నభిధానాంతరముఁ గూడఁ గలవాఁడని వేదాంత విద్యాపారంగతులయాశయము. ఇతఁడును వేదాంతశాస్త్రము నందలి ప్రణేతల సంప్రదాయము లనుసరించి — అన — సమన్వయావిరోధ సాధనాఫలములఁ దెలుపు నాలుగుస్తబకముల నీగ్రంథశరీరమును నిర్మించెను. ఆశరీరశోభయు నారాయవృత్తమున నలరారుచు విద్వన్మనోరంజకమగుట నని చవిఁ జూడ

వలయునే గాని వర్ణింపనలవిగాదు. ఇందుఁ బ్రథమ ప్రకరణమున 116 శ్లోకములును, ద్వితీయ ప్రకరణమున 52 శ్లోకములును, తృతీయ ప్రకరణమున 23 శ్లోకములును, చతుర్థ ప్రకరణమున 18 శ్లోకములును — కలసి రెండువందల పదునాలుగు శ్లోకములు గలవు. ఈ మూలకర్త యగు (సకాలపురీతి యని పేరుఁ జెందిన) దన యార్యుల నెల్లఁ గేసరివల్లి యను వివరణముతో నలంకరించుట గ్రంథకర్తకు శోభయగు నట్లున్నది. శారదకాముదివలె సర్వజనముదా వహమై దశదిశల మన్ననల నొందుచున్నది. ఇట్లయ్యును మూలభాషలోని మాధుర్యమునందుఁ జాలక యందుకొనుఁ జెల్లు వారికిని యందలి మాధుర్యమును దన యనువాదమున నీరాళమగు మూలమునఁ జాత్రించు నీశర్మగారి లోకోపకార పరాయణత లోకస్తుత్యము.

ఏకీయ యనువాదమున మూలకర్త (సదాశివ బ్రహ్మేంద్రుని) వివరణమున నుండు విశేష విషయములను సైతము తాత్పర్యములో సంగ్రహించి తేటతెల్లముగ వెలువరించి రనుట కీ గ్రంథములోని తొలివాదమును విధి వాదమునుఁ జదివిన జాలును. ద్వితీయ ప్రకరణములోని శ్రుతి ప్రత్యక్షముల యుప జీవ్యోప జీవక భావ నిరూపణయం దవచ్ఛేదాది మీమాంసా న్యాయము లనువాదక దృక్పథమున బడకుండుట యనువాదమున కే మాత్రమును బల్బజ భావము నొనగూర్పజాలదు. వేదాంతశాస్త్రమునకుఁ బట్టుగొమ్మ యనఁదగు జీవస్వరూప నిరూపణలోని బింబప్రతిబింబ వాదము — అవచ్ఛేదవాదము — జీవైకత్వనానాత్వవాదము, వృత్తినిర్గమనావశ్యకతావాదము, కర్మలకుఁ బరంపరయా మోక్ష సాధనత్వ

వాదము, నిర్గుణోపాసనావాదము, అందునను బైటఁజెప్పిన వాని కెల్లఁ జీవాత్మవో యనఁ జెల్లు శాస్త్రాపరోక్ష వాదము మొదలగు వానిఁ జేటతెల్లముగఁ దెలుపుట నా భాషా ముఖమున వేదాంత తత్త్వమునయుఁ గోరువారి కింతింత యనరాని సాహాయ్యము నీ యనువాద మిచ్చు ననుటయం దెనుమంతయును సందియము లేదు.

సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతి దక్షిణ దేశమందలి కరూరు పట్టణము నందుఁ జెందిన సాంప్రదాయికు లందురు. ఇతఁడు రాజయోగుల దగ్రగణ్యుఁడు. ఇతని గ్రంథముల యందు బ్రహ్మసూత్రవృత్తి, శాంకర భాష్యభావగతికి మిక్కిలి యుపకారకము. ఇతని యాత్మవిద్యావిలాసము మొదలగు నితర గ్రంథములును శ్రీనర్సగారివంటి యనువాదకుల యవలంబించిన నాంధ్రభాషా యోషాతనిశిఁ జూడామణులై వెలుఁగొందఁ గలవని యాశించు లోక సత్కృతారము గాదు. సదాశివేంద్రులు సిద్ధాంత కల్పవల్లియం దనేకుల నుదాహరించుచు వారి గ్రంథనామములనే "తత్త్వబోధకారులు, తత్త్వనిర్ణయకారులు" అనుచు జెప్పెనుఁ జూడ నాగ్రంథముల యందలి యర్థగాంభీర్యమే వారి యాదర పాత్రమగుట నిక్కము. ఇప్పట్టున నేనొక విశేషమును నా వ్యాసబకము లోని జగత్కారణాత్మ వాదమునఁ దత్త్వనిర్ణయ కారులనుఁ జేర్చుచుట. ఆగ్రంథ సంపూర్ణాభిధానము "పరార్థ తత్త్వ నిర్ణయము." ఇది యానందానుభవుని కృతి. ఈ గ్రంథగాంభీర్యమందలి యంతిమ "పరార్థ తత్త్వ నిర్ణయః సుపవృత్తి శాతనః శ్రేయోహార్య గురుపూర్ణాం దత్తహస్తావలంబినః"

అను శ్లోకములను జదువ విశద మగును. వీనిని చిత్సుఖముని తన తత్త్వ ప్రదీపికా గ్రంథమున బహుమారు లుదహరించిరి. "న్యాయరత్నదీపావళి" యను వేదాంత ప్రకరణ గ్రంథము సైత మీయానందానుభవుని చే. ఇందువిషయమై నాలుగైదు వత్సరములుగా గృషిచేయు చున్నను కాలప్రభావ మట్టిదగుట నేటికిని నీగ్రంథము నొకదానినైనను వెలువరింపనైతిని. వెలువరింపు భాగ్యమే గలిగిన చిరకాలమునకు న్యాయరత్నదీపావళి గోచరునిగ నానందానుభవుని పాఠకవర్గమున కందజేయుదును.

[illegible] అనవసరములని "మాయాం బ్రహ్మ చ శిష్టోపాదానం శ్రుతిత ఇత్యాహుః" మాయా బ్రహ్మోభయ కారణమనిరి. ఈ కారణాత్వవాదము భాగవతములోని వ్యాస తాత్పర్యముతో నెట్లేకీభవించుచున్నదో పాఠకులే గ్రహింతురు.

భాగవతము, దశమస్కంధము, ఉత్తరార్ధము శ్రుతిగీతలు: 87 వ సర్గ శ్లో. 31—

"న ఘటత ఉద్భవః ప్రకృతిపూరుషయో రజయోః
ఉభయయుజా భవ న్త్యసుభృతో జలబుద్బుదవత్."

శ్రీధరీయ వ్యాఖ్య: కేవలము గాలిగాని కేవలము నీరుగాని బుడగల సంభవింప జేయజాలక వాయు జలయుగళమే బుడగల నుద్భవింపజేయునట్లు ప్రకృతి పూరుషద్వంద్వమే జగద్ధేతువనెను. వ్యాసుని తాత్పర్య మద్వైతమే యనునది యోగసూత్రానువాద మందలి నాముఖబంధమున సవిమర్శముగ దెలిపి యుంటిని.

ఇట నేఁ జెప్పఁజూచిన యంశము లెన్నియో యున్నను సదాశివుని స్మరియింప సాధనగ్రంథమండలివారు నాకొసంగిన పర్యాప్త మగు నీ ముఖబంధ మను సదవకాశమున నా కృతజ్ఞతఁ జూపుదుఁ పై మండలియం దంతర్యామి వలె నుండు శ్రీ సూర్యప్రకాశ శాస్త్రిఁ జరాచరాంతర్యామి యగు పరమేశ్వరుఁడు ప్రోత్సహించుఁ గాత మని విరమింతును.

వేదాంతాలంకార, శిరోమణి

కె. దక్షిణామూర్తి బి. ఏ., బి. ఓ. యల్.

Prof. Head of Dept. (Advita)

శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ కాలేజి

తిరుపతి : 4_9_49

---

| | |
|---|---|
| ప్రథమ స్తబకము | 1 |
| ద్వితీయ స్తబకము | 26 |
| తృతీయ స్తబకము | 40 |
| చతుర్థ స్తబకము | 48 |

# సిద్ధాంత కల్పవల్లి

## ప్రథమ స్తబకము

### ౧ విధి వాదము

బ్రహ్మజిజ్ఞాస చేయుటకు సాధనచతుష్టయ సంపత్తిని కూడుకొనిన వానికి, బ్రహ్మసూత్రములలో మొదటి సూత్రము అగు 'అథాతో బ్రహ్మ జిజ్ఞాసా' అను సూత్రమునకు విషయము అగు 'ఆత్మా వారే ద్రష్టవ్యశ్శ్రోతవ్యోమంతవ్యోనిదిధ్యాసితవ్యః' అను శ్రుతియందు విధింపబడిన విధి యెట్టిది? యని విచారింపబడుచున్నది.

విధి మూడు విధములు:— అపూర్వవిధి, నియమ విధి, పరిసంఖ్యా విధి యని. అందు అపూర్వవిధి యనగా— వాక్యప్రమాణ భిన్నములగు ప్రమాణములచే ప్రాప్తించని దానిని తెలియజేయునది. ఎట్లన— 'వ్రీహీన్ ప్రోక్షతి' అను వాక్యమునందు ధాన్యముపై మంత్ర పూత మైన యుదకము చల్లుట కేవలవేదవాక్య ప్రాప్త మగుటవలన అపూర్వ విధి యని చెప్పబడును.

నియమవిధి యనగా — ఇతర సాధనములచే గూడ సాధింపదగిన దానిని ఇట్లే చేయవలయునని నియమించుట. ఎట్లన, ధాన్యమును గోళ్ళచే యొలిచిగూడ తండులములను సంపాదించ వచ్చును. కాని వైదికకార్యములందు ధాన్యములను దంచియే తండులములను సంపాదించవలెనని నియమిం

చుటకు నియమవిధియని పేరు. పరిసంఖ్యా విధి యనగా—
యొక్కమారు ప్రాప్తించిన రెండు కృత్యములలో సామర్థ్యాతి
శయమునుబట్టి యాచరింపజేయునది. ఎట్లన— అగ్నిచయనము
నందు ఏకకాలమునందు ప్రాప్తించిన యశ్వగర్దభరశనములలో
దేనిని ముందు గ్రహింప వలె నను విషయమున అశ్వరశనా
గ్రహణ వాక్యముచే గర్దభరశనాగ్రహణము త్రోసిపుచ్చు
టకు పరిసంఖ్యావిధి యని పేరు. సర్వజంతు భక్షణము
ప్రాప్తించినపుడు 'పంచపంచనఖాభక్ష్యా' అను వాక్యముచే
నైదుగోళ్ళుగల యైదుజంతువులు మాత్రమే భక్షింపదగినవను
వాక్యముచే నితర జంతు భక్షణమును త్రోసి పుచ్చుట పరి
సంఖ్యావిధి యని చెప్పబడుచున్నది. కావున బ్రహ్మవిచారణ
యందలి విధి యెట్టిదో విచారించవలెను.

ఈవిషయమున ప్రకటార్థకారులు, బ్రహ్మాపరోక్షజ్ఞాన
కారణముగ శ్రవణము విధి పబడకుండుటవలనను, శ్రవణాదుల
నాచరింపని వామదేవాదులు జ్ఞానులుగా చెప్పబడియుండుట
వలనను, శ్రవణమొక్కటియే పనికిగిన వస్తుసాక్షాత్కారము
నకు కారణమను సామాన్య నియమము కర్మకాండ యందలి
శ్రవణమునందు కుదరని గావునను, నిచ్చట విధి యని
వచించిరి. వివరణాచార్యులు ప్రకటార్థకారుల మతము నంగీక
రింపలేదు. ఏలనన శ్రవణ మపరోక్షజ్ఞానమునకు పరంపరా
కారణముగుట వలన పక్షప్రాప్తము. జన్మాంతరమందు చేయ
బడిన శ్రవణము ఈజన్మయందలి జ్ఞానకారణముగుటచేతను,
మనోనియమనాదులచే మేధావంతులు శాబ్దజ్ఞానము నొసంగు
గ్రంథములను గురువీక్షణ లేకయే విచారించినను మందమతు

లగువారికి యీవిధి యవసరముగాన యిచ్చట విధియని చెప్పిరి. కొందరు శబ్దమువల్ల సందేహరహితమైన పరోక్షజ్ఞానమే గలుగును. తదుపరి మననాది సాధనలచే యపరోక్షజ్ఞానము విధురునికి (భార్యారహితునికి) భావనాతిశయమున స్త్రీ సాక్షాత్కారము వలె గలుగును. కావున నిచ్ఛ-నియమవిధియే గ్రహింపదగినదిదనిరి.

మరికొందరు యాత్మ సాక్షాత్కారమునకు పరిశుద్ధమైన మనస్సు యవసరమనియు, శబ్దమువల్ల పరోక్షజ్ఞానము మాత్రమే గలుగుననియు, గాన శబ్దజ్ఞానము సంపాదించుటకు శ్రవణము నియమింపబడుచున్నది. కావున నియమవిధియే గ్రహింప దగిన దనిరి.

వేరొక కొందరు, ఆత్మసాక్షాత్కారమునకు మనస్సు కారణమైన కావచ్చును. కాని ప్రకాశమానమగు యాత్మ విషయమున యారోపితమగు యజ్ఞాన నివారకమగు శాస్త్రముండగా దాని శ్రవణము సాక్షాత్కారమునకు సహాయక మగును. గాంధర్వశాస్త్రము షడ్జాది ధ్వనుల సంబంధమగు యజ్ఞానమును బోగొట్టి శ్రోత్రమునకు సహాయముచేసినట్లు. కాన 'ద్రష్టవ్యః శ్రోతవ్యో నిదిధ్యాసితవ్యః' అను శ్రుతిదర్శనము నుద్దేశించి శ్రవణమును విధించుటవలనను, సాక్షాత్కారమునకు సాధనమగు మనస్సునకు సహాయకారిగా శ్రవణము నియమింపబడుచున్నది గావున నియమవిధియే యని చెప్పిరి.

సంక్షేపాచార్యులు, శ్రవణ మనగా విచారింపబడిన వేదాంత వాక్యముల జ్ఞానరూపముకాదు. జ్ఞానము విధింప

బడునది కాదు. ఊహారూపమగు మానసక్రియ. అదిపరోక్షజ్ఞానము నీయజాలదు. ప్రమాణజన్యమైనది. కావున వేదాంతవాక్యముల తాత్పర్యమును నిర్ణయించి తాత్పర్యగోచరమగు మాది పురుషాపరాధముల బోగొట్టుటకు శ్రవణము నియంపబడుట నియమవిధి యనిరి. వార్త్తికాచార్యులు, బ్రహ్మజ్ఞానము కొరకు వేదాంతశ్రవణము చేయుచుండగా మనస్సితర పనులయందు ప్రవర్తించును కావున శ్రవణవిధి యితర వ్యాపారములనుండి మరల్చి మనస్సును శ్రవణమునందు నిలుపునుగాన శ్రవణవిధి పరిసంఖ్యా విధి యనిరి.

వాచస్పతిమతానుసారులు, శ్రవణమనగా వేదములయొక్కయు గురువుయొక్కయు యుపదేశము వలన గలిగిన యాత్మజ్ఞానముగాని విచారముగాదు. కావున ప్రమాణఫలమగు (జ్ఞానరూపమగు) శ్రవణమునందు యేవిధియు, అయోగ్యమైన దగుటవలన రాతిపై కత్తియంచువలె ప్రవర్తింపదు. కావున కర్మకాండ ఎట్లు అధ్యయనవిధిమూలమగా గలదో యట్లే బ్రహ్మవిచారముగూడ యధ్యయనవిధి మూలకమని చెప్పుదురు.

## ౨ కారణత్వ వాదము

జిజ్ఞాసాసూత్రమునందలి విషయ విచారకమగు విధివాదమును పూర్తిచేసి జగత్కారణత్వమును బోధించు బ్రహ్మసూత్రములందలి 'జన్మాద్యస్య యతః' అను సూత్రము విచారింపబడుచున్నది.

కౌముదీకారులు పై సూత్రమునందు జెప్పబడిన సృష్టి, స్థితి, లయములు మూడును బ్రహ్మయందే యని చెప్పుటకు ప్రత్యేకముగా మూడును మూడు లక్షణము లని చెప్పిరి.

కొందరు బ్రహ్మకభిన్న నిమిత్తోపాదానత్వమును సాధించుటకై సృష్టి స్థితిలయముల మూటిని ఒకలక్షణముగనే చెప్పుచున్నారు. బ్రహ్మ యుపాదానకారణ మనగా—జగద్రూపముగా వివర్తము నొందుట. అంతియేకాని పరమాణువులవలె యారంభకత్వముగాని, ప్రకృతివలె పరిణామముగాని గాదు. ఏకము, అవికారము గనుక. బ్రహ్మకంటె వేరైనస్థితిగలదై బ్రహ్మకంటె భిన్నముగా గోచరించుటకు వివర్త మందురు.

ఇట్లుపాదానకారణలక్షణము జెప్పి, జగత్తునకు శుద్ధబ్రహ్మయా, ఈశ్వరుడా, జీవుడా, యెవరు యుపాదాన కారణ మని ప్రశ్నించుకొని సమాధానము చెప్పబడుచున్నది.

సంక్షేపాచార్యులు, జన్మాది సూత్రము నందును, భాష్యమునందును యుపాదానకారణము జ్ఞేయమగు బ్రహ్మకే లక్షణముగా జెప్పుటవలన శాఖాచంద్రన్యాయమునను సరించి తటస్థలక్షణముచే లక్ష్యసిద్ధి గలుగుచుండుటవలన శుద్ధ బ్రహ్మయే యుపాదాన కారణమనియు 'ఆత్మన ఆకాశ స్సంభూతః' అను శ్రుతియందలి మాయతో గూడుకొనిన యాత్మ శబ్దము శుద్ధాత్మయందు లక్షణచే కుదురు ననియు చెప్పిరి. వివరణమతానుసారులు 'యస్సర్వవిది' త్యాది శ్రుతుల ననుసరించి మాయతో గూడుకొనిన సర్వజ్ఞాదిలక్షణ లక్షితుడగు యీశ్వరుడే యుపాదాన కారణమని చెప్పిరి.

మాయాఽవిద్యాభేదము జెప్పువారు వియదాదులం దీశ్వరకారణత్వమును, అన్తఃకరణాదులందు జీవేశ్వరకారణత్వ మును జెప్పుచున్నారు. కొందరు, ఆకాశాదులకు నీశ్వరు నాశ్రయించిన మాయాపరిణామ మగుటవలన యీశ్వరుడే యుపాదాన కారణ మయినట్లే యంతఃకరణాదులకు జీవుని యవిద్యా పరిణామ మగుటవలన జీవుడే యుపాదాన కారణ మనిరి.

మాయావిద్యల కైకత్వము జెప్పువారిలో కొందరు యంతఃకరణాదులందు జీవున కైకీభావము మెల్లరకు ననుభవ మునం దుండుటవల్లను, అధ్యాసభాష్యమునం దధ్యాస జీవుని యందే చెప్పబడుటవలన జీవుడే యంతః కరణాదుల కుపాదాన మని ప్రతిపాదించిరి.

మరికొందరు వ్యవహార మున్నంత వరకు గాన్పించు ప్రపంచమంతటికి బ్రహ్మయే యుపాదానమనియు, ప్రాతిభాసిక ప్రపంచమునకు (స్వప్నప్రపంచమునకు) మాత్రము జీవు డుపాదాన మనిరి.

కొందరు జీవుడు స్వాప్నిక ప్రపంచము నెట్లుతనయందు కల్పించుకొనినాడో యట్లే ఈశ్వరత్వాదికమునుగూడ కల్పించుకొనినాడు గనుక జీవుడే సర్వోపాదానమని నుడివిరి.

తత్త్వనిర్ణయకారులు పరిణామమునొంది మాయయు, వివర్తమునొంది బ్రహ్మయు యుపాదానకారణములని ప్రపంచ ములో మాయాలక్షణములగు జాడ్యాదులును, బ్రహ్మలక్షణ ములగు చైతన్యము మొదలగునవి కాన్పించుటవలన జెప్పిరి.

సంక్షేపాచార్యులు, మాయాలక్షణములుకూడ జగము నందున్నందున మాయద్వారా బ్రహ్మయే సర్వ జగదుపాదానమనిరి.

వాచస్పతి మిశ్రులు జీవాశ్రయమగు మాయకు విషయమై, జాడ్యాదులుగల ప్రపంచాకారముగ వివర్తనము నొందుటవలన బ్రహ్మయే యుపాదానకారణము. మాయ సహకారి మాత్రమే. ద్వారకారణము యుపాదానము నందు లేనందున కార్యము ననుసరింపదని చెప్పిరి.

ముక్తావళీకారులు మాయయే సర్వజగదుపాదానమనియు, మాయకాధారముగుటవలన బ్రహ్మకూడ గౌణముగ (ఆరోపితముగ) యుపాదాన మని చెప్పిరి.

## 3 జీవేశ్వర స్వరూప నిర్ణయ వాదము

జగదుపాదానకారణమును మతభేదముననుసరించి జీవేశ్వరులనుగా నిర్ణయించి జీవేశ్వర స్వరూపము నిర్ణయింపబడుచున్నది. జీవుడనగా యవిద్యయందు చైతన్యముయొక్క ప్రతిబింబమనియు, ఈశ్వరు డనగా మాయయందు చైతన్య ప్రతిబింబ మనియు చెప్పబడుచున్నది.

ప్రకటార్థ వివరణ గ్రంథమందు అనాదియై యనిర్వచనీయమై చిత్సంబంధముగల మూలప్రకృతి మాయ యనియు, ఆవరణ విక్షేపశక్తులతో కూడుకొనిన మాయయందలి యొక భాగము అవిద్యయనియు, మాయావిద్యాస్వరూపము చెప్పబడినది.

తత్త్వవివేకమందు సత్త్వరజస్తమోగుణాత్మకమగు మూలప్రకృతియే సత్త్వప్రాధాన్యముచే మాయయనియు రజస్తమోగుణ ప్రాధాన్యముచే నవిద్యయనియు చెప్పబడినది.

వేరొక గ్రంథమునందొక్క మూలప్రకృతియే విక్షేపావరణశక్తి భేదములచే విక్షేపశక్తి ప్రాధాన్యతవలన మాయయనియు, ఆవరణప్రాధాన్యతవలన నవిద్యయనియు చెప్పబడినది.

సంక్షేప శారీరకమునందు నవిద్యా చిత్ప్రతిబింబ మీశ్వరుడనియు, అవిద్యాకార్యమగు నంతఃకరణ చిత్ప్రతిబింబము జీవుడనియు చెప్పబడి యున్నది.

పంచదశియందలి చిత్రదీపమునందు, బ్రహ్మ నాశ్రయించి సకలజీవుల బుద్ధి వాసనలతోఁ గూడుకొనిన యజ్ఞానమునందు ప్రతిబింబించిన చైతన్యమీశ్వరుడనియు, స్థూలసూక్ష్మ దేహముల కాధారమగు కూటస్థునిచే కల్పింపబడిన యంతఃకరణ ప్రతిబింబ చైతన్యము జీవుడనియు చెప్పబడియున్నది.

వివరణకారులు యోగులకు కాయవ్యూహమునందనేక యంతఃకరణములున్నప్పటికి జీవుడు ఒకడే యని 'తథాహి దర్శయతి' అను యధికరణమున భాష్యమునందు చెప్పబడుటవలన జీవుడంతఃకరణ ప్రతిబింబముకాదు. అవిద్యాప్రతిబింబము ఈశ్వరుడైన, నీశ్వరునకు నవిద్యాపారతంత్ర్యము వచ్చును. కావున నీశ్వరు డవిద్యా ప్రతిబింబితుడు గాడనియు, అవిద్యాప్రతిబింబము జీవుడనియు, ఈప్రతిబింబమునకు బింబభూతు డీశ్వరు డనియు చెప్పిరి.

వాచస్పతి మతానుసారముగా చైతన్యము రూపరహిత మగుటవలన ప్రతిబింబము కుదురదు. జీవేశ్వరులు ప్రతిబింబములు గారు. ఆకాశము నీటియందు ప్రతిబింబించెననునది భ్రమ. కావున ఘటాకాశమువలె యంతఃకరణముతో కూడుకొనిన చైతన్యము జీవుడనియు, అంతఃకరణముతో కూడుకొనని చైతన్య మీశ్వరుడనియు చెప్పబడినది.

వార్తికకారులు జీవుడు ప్రతిబింబముగాని, అంతఃకరణముతో కూడుకొనిన చైతన్యముగాని కాదనియు, బ్రహ్మయే తన యవిద్యచే సంసారమును పొందుచు విద్యచే ముక్తిని బొందుచున్నవాడువలె నున్నాడనిరి.

## ౪ జీవైకత్వ నానాత్వ వాదము

జీవేశ్వర స్వరూప నిర్ణయానంతరము జీవు డొకడా ? అనేకులా ? అని విచారింపబడుచున్నది.

కొందరు జీవుడొక్కడేననియు, ఇతరమంతయు స్వప్నతుల్య మనియు, వ్యవహారముగూడ స్వాప్నిక వ్యవహారమువలె కుదురు ననియు, చెప్పిరి.

మరికొందరు బింబభూతబ్రహ్మయే ప్రపంచమును సృష్టించెననియు, ఆప్రపంచమందు మొదటి యుపాధియందు బ్రహ్మప్రతిబింబము హిరణ్యగర్భు డని పిలువ బడుచున్నాడనియు, అతడే ముఖ్య జీవు డనియు, ఇతర మైన వన్నియు తత్ప్రతిబింబములై జీవాభాసము లనియు చెప్పియున్నారు.

కొందరు, జీవు డొక్కడే ప్రపంచమునంతను తనశరీరముగ భావించును. దేహభేదమువలన సుఖదుఃఖాదిసాంకర్యము లేదనియు, చెప్పుచున్నారు.

ఏకజీవ వాదమునందు బంధమోక్షవ్యవస్థ కుదురదు గావున యుపాధులగు యంతఃకరణము లనేకములగుట జీవు లనేకులని చెప్పుచున్నారు.

జీవభేదమును చెప్పువారిలో కొందరు కే యజ్ఞానము బ్రహ్మ నాశ్రయించి బ్రహ్మయే విషయముగా గలదియై యున్నదనియు, నొక్కొక్క జీవునకు బ్రహ్మావరకమైన యజ్ఞానము భేదించును. అట్టి యజ్ఞానము నశించగనే ముక్తి గలుగునని చెప్పిరి.

కొంద రవిద్య చైతన్యవృత్తి యనియు, అయ్యవి హృదయగ్రంధిచే నియమింపబడుచున్నదనియు అట్టి హృదయ గ్రంధినాశమే మోక్షమనియు చెప్పుచున్నారు.

మఱికొందరు జీవాశ్రయమైన యజ్ఞానము నశించిన వ్యక్తిని జాతివలె తత్త్వనేత్రను విడిచి ఇతరుల నాశ్రయించు ననియు, అజ్ఞానమువిడుచుటయే మోక్షమని చెప్పుచున్నారు.

జీవభేదము ననుసరించి యవిద్యాభేదమును స్వీకరించి యవిద్యయొక్క యావరణానివృత్తులచే బంధమోక్షవ్యవస్థను కొందరు చేయుచున్నారు. ఈపక్షమునందు నెవరి యవిద్యచే ప్రపంచము సృష్టింపబడినదను నిశ్చయములేనందున సర్వజీవావిద్యచే ప్రపంచము సృష్టింపబడినదని కొందరిమతము.

అనేకజీవుల యవిద్యానిర్మిత ప్రపంచము ప్రతిజీవుని యవిద్యచే భేదించుచుండునని కొందరిమతము. జీవుని నాశ్రయించిన విద్యకంటె వేరైనయీశ్వరాశ్రిత మాయయే ప్రపంచమునకు కారణమనియు, అవిద్యలు జీవావరకము లనియు చెప్పిరి.

## ౫ కర్తృత్వ వాదము

జగత్తును సృష్టించుటలో యీశ్వరుని కర్తృత్వమెట్టిది? అని విచారింపబడుచున్నది.

కొందరు కార్యానుకూలమగు జ్ఞానము, (చేయవలెనను కోరికగలిగి యుండుట) కర్తృత్వమని తలచిరి.

మరికొందరు సృష్ట్యనుకూలజ్ఞానమునకు యాశ్రయమగుటయే కర్తృత్వమనిరి.

కార్యానుకూలమైన సృష్టింప దగిన వస్తువిషయకమగు యాలోచనా రూపమైన జ్ఞానముగలిగియుండుట యని కొందరి యభిప్రాయము

## ౬ ఈశ్వర సర్వజ్ఞత్వ వాదము

జీవునికివలె యంతఃకరణము లేకపోవుట వలన యీశ్వరునికి జ్ఞాతృత్వము కుదురదుగావున జగత్కర్తృత్వముచే సిద్ధించిన సార్వజ్ఞము నెట్లుకుదురునను శంకకు సమాధానము చెప్పబడుచున్నది.

భారతీతీర్థులు, సర్వవస్తువిషయకమగు ధీవాసనలతో గూడుకొనిన యజ్ఞానముపాధిగాగలవాడీశ్వరుడు. అందువలన సకలజీవుల ధీవాసనలకు సాక్షిగానుండుటవలన యీశ్వరునకు సర్వజ్ఞత్వమును జెప్పిరి.

ప్రకటార్థకారులు మొదలగు వా రంతఃకరణావృత్తిచే జీవునకు జ్ఞాతృత్వము వలె సత్త్వప్రధానమై చైతన్య ప్రతిబింబమును గ్రహింపగల మాయావరణచే మూడుకాలములందలి సమస్త పదార్థములను తెలిసికొనెడి జ్ఞానాశ్రయమగుటవలన సర్వజ్ఞత్వమును జెప్పిరి.

తత్త్వశుద్ధికారులు సృష్టింపదగిన వస్తువిషయకమగు యాలోచనరూపమైన త్రైకాలిక వస్తువిషయమగు బుద్ధిగలిగి యుండుట సర్వజ్ఞత్వమనిరి.

కౌముదీ కారులు ఆత్మస్వరూప జ్ఞానముచే తనయందధ్యస్తమగు సర్వప్రపంచమును ప్రకాశింపజేయుటవలన సర్వజ్ఞత్వమును జెప్పిరి.

కొందరు సర్వావభాసక జ్ఞానస్వరూపముగలిగి యుండుటే సర్వజ్ఞత్వమనిరి.

వాచస్పతి మిశ్రులుప్రపంచమునావరించిన తనజ్ఞానము విషయమై యీశ్వరునికిగల కర్తృత్వమే సర్వజ్ఞత్వమనిరి.

## ౭ జీవాల్పత్వ వాదము

ఈశ్వరు డంతఃకరణావృత్త్యపేక్ష లేకుండ తనస్వరూప కాంతిచేతనే యెట్లు సర్వవిషయములను ప్రకాశింపచేయు

చున్నాడో యట్లే జీవుడున్ను స్వప్రకాశముచేతనే విషయములనేల భాసింపజేయడను శంకకు సమాధానము చెప్పబడుచున్నది.

బ్రహ్మ సర్వోపాదానమగుటవలన తనచే సృజింపబడిన సర్వవిషయములను ప్రకాశింపజేయుచున్నది. జీవుడవిద్యోపాధికుండగుట సర్వవ్యాపకుడయ్యు యుపాదానకారణము కానందున నన్ని విషయములతో సంబంధముగలవాడు కాదు. కాని యంతఃకరణాసంబంధముగలిగి వృత్తిద్వారా విషయమును ప్రకాశింపజేయును. కావున జీవునకు విషయసంబంధము సిద్ధించుటకు వృత్తి యవసరము. జీవుడంతఃకరణోపాధికుడగుటవలన పరిచ్ఛిన్నుడై యంతః కరణ సంబంధము లేక విషయమును ప్రకాశింప జేయలేడు. వృత్తిమూలమున తనతో కలసికొనిన విషయముచే కప్పబడిన బ్రహ్మచైతన్యముతో నభేదము సిద్ధించినదగుచుండగా నా విషయమును ప్రకాశింప జేయుచున్నాడు. కావున జీవునకు వృత్త్యపేక్ష గలదు. జీవుడు ఘటాది విషయములందలి యజ్ఞానావరణమును తొలగించుటకు వృత్తిని సాధనముగా స్వీకరించుచున్నాడు. ఈప్రకారము మూడు విధములుగా వివరణకారులు చెప్పిరి.

## ౮ సంబంధ వాదము

సర్వగతుడగు జీవునకు వృత్త్యధీనమగు సంబధమెట్టిది? అని విచారింపబడుచున్నది.

కొందరు విషయివిషయభావమే సంబంధమనిరి. (విషయములు బాహ్యపదార్థములు. వానిని తెలిసికొనునదివిషయి)

మరికొందరు విషయవిషయిభావము సంభంధముగాదు. ఎందునలననగా- అనుమానాదులందు వృత్తిప్రసరింపక పోయినను బాహ్యమైన వహ్న్యాదు లుండుటవలన వృత్తిప్రసారకల్పనము వ్యర్థము. కాని జీవునితో తాదాత్మ్యమును బొందిన మనోవృత్తికి విషయములతో గల సంబంధము పరంపరగా జీవునకు సంబంధించుచున్నది. అదియే చిదుపరాగమని చెప్పబడుచున్నది.

ప్రమాతృ సంబంధ మున్నప్పుడే సుఖదుఃఖాదులు గోచరించుటవలన, ప్రమాత నావరించిన మనోవృత్తికి విషయములతో సంబంధము గలసినదగుచుండ వృత్తితోగూడుకొనిన జీవునకు సంయోగజ సంయోగము గలదు. అవియే చిదుపరాగ మని కొందరి మతము.

అంతఃకరణచే యావరింపబడిన జీవుడు విషయములను ప్రకాశింపజేయువాడు. అట్టిజీవునకు విషయమందున్న చైతన్యముతోటి తాదాత్మ్య మేది కలదో అదియె చిత్సంబంధమని చెప్పబడుచున్నదని మరికొందరి మతము.

## ౯ అభేదాభివ్యక్తి వాదము

అభేదాభివ్యక్తి యెట్టిది? అను శంకకు సమాధానము చెప్పబడుచున్నది. చెరువుయందలి నీటికిని పొలములందలి

నీటికిని కాలువద్వారా నేకత్వమువలె విషయముతోకూడు కొనినటువంటిన్ని, అంతః కరణమున ప్రతిబింబించినటువంటి చైతన్యములకు వృత్తిద్వారా నేకత్వము కలిగించుటయే యభేదాభివ్యక్తి యని చెప్పబడుచున్నది. బింబస్థానీయమైన విషయావచ్ఛిన్న చైతన్యమునకు జీవచైతన్యముతో నేకీభావ మభేదాభివ్యక్తి యని మతాంతరము.

## ౧౦ ఆవరణాభిభవ వాదము

ఆవరణతిరస్కృతి యన నేమియో చెప్పబడుచున్నది. ఆవరణాభిభవ మనగా యజ్ఞాన నాశమని చెప్పిన ఘటాజ్ఞాన నాశమందు మోక్షము గలుగవలయును. కావున చైతన్యము నావరించిన మూలాజ్ఞానమునందు విషయములచే విభజింపబడిన ప్రదేశమునందు, మిణుగురు పురుగు ప్రకాశముచే దట్టమైన చీకటిలో ఒక భాగమునందలి చీకటి తిరస్కరింపబడినట్లు జ్ఞానముచే నొక భాగమునందలి యజ్ఞానము తొలగుట యావరణాభిభవ మని కొందరనిరి.

అజ్ఞానమునందొక భాగము నశించినదగుచుండగా నా యజ్ఞాన విషయమునొకమారు తెలిసికొనిన పిమ్మట మరియొక సమయమునందావరణము లేక పోవలసివచ్చునుగనుకను క్రియారహితమైన యజ్ఞానమునకు వేష్టనము (చుట్టుకొనుట) కాని అపసరణము (తొలగుట) గాని కుదురదు గావునను, అభిభవమన నాయావిషయాకారమునొందిన వృత్తితో కూడుకొనిన విషయముచే విభజింపబడిన చైతన్యము నావరింపక యుండుట యని కొందరి యభిప్రాయము.

మూలాజ్ఞానము శుద్ధ బ్రహ్మ నావరించి యుండును మూలాజ్ఞానమున కొక యవస్థా రూపమై, విషయ విభిన్న మైన చైతన్యము నావరించిన వేరొక యజ్ఞాన మున్నదనియు, దాని నాశమే యభిభవ మనియు కొందరి మతము.

ఒక జ్ఞానముచే నజ్ఞానము పోయినదగుచుండగా నితర యజ్ఞానములకు వైయర్థ్యము వచ్చును. కాన జ్ఞాననివర్త్యము లగు యజ్ఞానము లనేకము లని కొందరు స్వీకరించిరి.

## ౧౧ అవస్థాఽజ్ఞాన సాదిత్వానాదిత్వ వాదము

అనేక రూపములు గల యవస్థాఽజ్ఞానము గూడ మూలాజ్ఞానమువలె యనాదియని కొందరి మతము.

వ్యావహారికమైన జీవజగత్తుల నావరించి స్వప్నకాల మందలి జగజ్జీవులను కల్పించు నిద్రగూడ నజ్ఞానముయొక్క యొకానొక దశయే(అవస్థయే). నిద్రలో నేనేమియు నెరుగనను యనుభవము నొకానొకప్పుడు గలుగునదిగా ఎట్లు సాదియో అట్లే యజ్ఞానావస్థస్థితి గూడ సాదియే. అనాదిపక్షము స్వీకరించిన ఘట విషయమున ముందు గలిగిన జ్ఞానముచే నాఘటవిషయకమగు నజ్ఞానము నశించిన దగుచుండగా మరల ఆవరణము కుదురదు. కావున న్యాయశాస్త్రమర్యాద ననుసరించి యొకజ్ఞానముచే నొకయజ్ఞానము పోగొట్టబడునని కొందరి మతము.

అజ్ఞానములు ఘటాదివిషయములను క్రమముగా నావరించునుగాని యొక్కమారుగ నావరించవు. కావున

నెప్పుడేయజ్ఞానమావరించునో ఆజ్ఞానముచే నాయజ్ఞానమే నశించును.

అజ్ఞానావరణము లన్నియు విషయము నావరించి యెల్లప్పుడునుండును. జ్ఞానముచే నొకయావరణము నశించగా నన్నియు నశించునని కొందరి యభిప్రాయమై యున్నది.

౧౨ ధారావాహిక ద్వితీయాది జ్ఞాన నైష్ఫల్య వాదము

పైవాదము (జ్ఞానముచే నొక యావరణ నశించగా నితరావరణములు తిరస్కృతములగును) ననుసరించి మొదటి జ్ఞానము చేతనే సర్వావరణ తిరస్కృతి గలుగుచుండగా తదనంతర జ్ఞానములకవసరముండదు. కావున ధారావాహిక ద్వితీయజ్ఞానము విఫలమని శంక రాగా చెప్పబడుచున్నది.
ప్రథమజ్ఞానముచే తిరస్కృతమైన అజ్ఞానము దీపమును తొలగించగనే మరల చీకటి యావరించిన ట్లావరించును. కావున దీపానంతరము వేరొక దీపముచేతవలె జ్ఞానాంతరముచే నజ్ఞానమావరింపదు. జ్ఞానపరంపరచే నజ్ఞాన మావరింపదు గనుక ధారావాహిక జ్ఞానము విఫలము గాదు.

అజ్ఞానము లజ్ఞానకాలిక విషయముల నావరించును. జ్ఞానములు వానికాలమందలి విషయగతములగు నజ్ఞానమును బోగొట్టుచున్నవి. కావున ధారావాహిక జ్ఞానము సఫలమే నని కొందరి యభిప్రాయము.

మరికొందరు ప్రథమజ్ఞానముచే ఘటాదివిషయకమైన యజ్ఞానమును, ద్వితీయాదీ జ్ఞానములచే దేశకాలాదులతో

గూడుకొనిన ఘటాద్యజ్ఞానములు నశించును. కావున జ్ఞాన పరంపర నిష్ఫలము గాదు.

౧౩. పరోక్షజ్ఞాన మజ్ఞానమును నివర్తించునా? నివర్తించదా?

పరోక్షవృత్తి బహిర్గతము కానందున దానివలన విషయ గత మగు యజ్ఞాన తిరస్కృతి కుదుర దను శంక విచారింప బడుచున్నది.

విషయగతమగు యజ్ఞానము రెండు విధములు

1. విషయగతము 2. పురుషగతము. అనగా విష యము నాశ్రయించిన యజ్ఞానము, పురుషుని నాశ్రయించిన యజ్ఞానము. ఇందు మొదటిది విక్షేపశక్తి కార్యముచే నూహింపదగినది. రెండవది సాక్షి సిద్ధము. ఇందు పరోక్ష జ్ఞానముచే విషయగతమగు యజ్ఞానముకన్న సాక్షి సిద్ధమగు జ్ఞానము సన్నిహిత మగుటవలన నాశ్యంబు. శాస్త్రశ్రవ ణము చేయగనే తనకు శ్రవణము చేసిన విషయగతమగు నజ్ఞా నము నశించును.

పురుషాశ్రితమగు నజ్ఞానమే దూరమునందున్న విషయ మున నావరణ విక్షేపకారణము. అందువలన పరోక్షజ్ఞాన ముచే నావరణాంశ నశించునని కొందరు చెప్పిరి.

మరికొందరు, అజ్ఞానము విషయమునే యావరించి యున్నది. దానినాశ మపరోక్షజ్ఞానముచే నగు ననిరి.

సుఖ దుఃఖాది జ్ఞానమున (వృత్తి) కజ్ఞాన నివర్త కత్వము లేదు. సుఖదుఃఖాదిజ్ఞానము సాక్షి ప్రకాశ్యముగాన వృత్తి అజ్ఞాన నివారణాయం దుపయోగింపదు.

## ౧౮ సాక్షి స్వరూప నిర్ణయ వాదము

సాక్షి యెవరు? అను ప్రశ్నకు కూటస్థ దీపమునందు స్థూల సూక్ష్మ శరీరముల కాధారమగు కూటస్థ చైతన్యమే సాక్షియని చెప్పబడినది. ఏలనన దేహద్వయమున కాధారమై, వికార రహితమై చూచుచుండుట వలన సాక్షి యని కూటస్థ చైతన్యమే చెప్పబడినది.

కూటస్థ దీపమునందు చెప్పబడిన సాక్షి జీవకోటిలోని వాడా? ఈశ్వరకోటిలోని వాడా? అని సంశయము రాగా నాటక దీపమందు, సాక్షి జీవుడు గాని, యీశ్వరుడు గాని గానియు, నిర్గుణుడుగను, యేకుడుగను జెప్పబడు శుద్ధ బ్రహ్మయే నని తత్త్వదీపమందు కూడ నిర్ణయింప బడినది.

తత్త్వ సుద్ధియందు 'ఇదం రజతం' అను భ్రమస్థలమున నిదమానిదిస్య మగు యర్థము సుక్తి కోటికి జెందినను, ఇదమం శము ప్రతిభాస వలన రజతకోటిని జెంది రజతముకన్న భిన్న ముగ లేదో అట్లే బ్రహ్మకోటికి జెందిన సాక్షి ప్రతిభాసవలన జీవకోటికి జెందినాడని చెప్పబడినది.

తత్త్వ కౌముది యందు 'ఏకో దేవః' అను శ్రుతి నను సరించి పరమేశ్వరునికే జీవునియొక్క ప్రవృత్తి నివృత్తుల

నంగీకరించుచు యుదాసీనుడుగా నుండు రూపభేదము సాక్షి యని చెప్పబడినది. కొందర విద్యోపాధికు డగు జీవుడే సాక్షి యనియు, మరికొంద రంతఃకరణోపాధికు డగు జీవుడే సాక్షి యనిరి.

## ౧౫. అవిద్యాదుల కావృతానావృత సాక్షి చైతన్య ప్రకాశ్యత్వ వాదము

పై ప్రకరణమున జెప్పబడిన సాక్షి చైతన్యము తన్నావరించియుండు యవిద్య నెట్లు ప్రకాశింపజేయు నను శంకకు సమాధానము జెప్పబడుచున్నది.

రాహువుచే నావరింపబడిన చంద్రుడు రాహువు నెట్లు ప్రకాశింపజేయుచున్నాడో, అట్లే సాక్షి స్వావరకమగు నవిద్యను స్వప్రకాశముచే ప్రకాశింప జేయునాడు.

కొందరు సాక్షిచే ప్రకాశింపజేయ దగిన యవిద్యాహంకారాదులం దావరణ కార్యము లగు సందేహాదులు గాన్పింపక పోవుటవలన సాక్షిచైతన్యముకంటె వేరైన చైతన్యమునం దవిద్య యావరణమును గలిగించుచున్న దనిరి.

సాక్షియం దావరణ నంగీకరింపనిచో సాక్షిసంబంధమగు ఆనందరూపముకూడ యెల్లప్పుడు ప్రకాశింప వలయును గదా యని యాశంక రాగా ఆనందరూప మెప్పుడును ప్రకాశించుచున్నది. కనుకనే యాత్మ పరమ ప్రేమకు స్థానమై యున్నది.

లోకానుభవమున నా కానందము లేదు. ఆనందము ప్రకాశించుట లేదని గన్పించుటవలన ఆనంద విషయమున సాక్షి కవిద్యావరణము గల దని కొందరి యభిప్రాయము.

౧౬ అహంకారాది స్మృతిసిద్ధార్థ సంస్కారాధాన వాదము

సాక్షి భాస్యములగు నహంకారాదులు సూక్ష్మరూపమున సంస్కారములుగా జ్ఞానమునందుండును. కావున నిత్యమైన సాక్షితో సంస్కార సంబంధము కుదురదను శంకకు సమాధానము చెప్పబడుచున్నది.

ఏవృత్తితో కూడుకొనిన సాక్షియం దేది ప్రకాశించుచున్నదో ఆవృత్తి యావిషయమగు సంస్కారము గలిగించునను నియమమువలన నహంకారాదులకు తద్విషయ మగు వృత్తి లేనిచో ఘటాది విషయాంతర ప్రత్యక్షమగు వృత్తితో కూడుకొనిన సాక్షిచే ప్రకాశింప జేయదగిన దగుటవలన నత్తద్వృత్తిచే యుంచబడిన సంస్కారము గలదగుట సాక్షికహంకారాద్యనుసంధానము కుదురుననియు, అట్లు కానిచో వృత్తి ప్రత్యక్షమునకు వృత్త్యంతరసాపేక్ష యున్న వృత్త్యనవస్థా దోషము వచ్చునని కొంద రనిరి.

ఒక విషయాకారమైన వృత్తిచే విషయాంతర సంస్కారము గలిగిన విషయ వ్యవస్థ లేకపోవును. కావున యేవస్తు విషయక వృత్తిచే నావస్తువే ప్రత్యక్షమగునను నియమమును స్వీకరించవలెను. అహంకారాదులందు తదాకారవృత్తి లేకపోయినప్పటికి వానిని ప్రకాశింపజేయు సాక్షి వానిచే యావరింపబడి యుండుటవలన ననిత్యమైన యా యావరణచే

నహంకారాది విషయక వృత్తిసంస్కారము సాక్షియందు కుదురును.

అహమాకార వృత్తిని అవిద్యావృత్తిని నాశ్రయించి సాక్షికి సత్యత్వాదులు కుదురునని కొందరియభిప్రాయము.

కొందరు 'నేను' అను వృత్తి యుపాసనాదికమువలె మానసిక క్రియ గాని జ్ఞానము కాదు. కల్పిత ప్రమాణ సిద్ధమగుట అందువలన సాక్షియందు సంస్కారము కుదురు ననిరి.

మరికొందరు 'అహం' అను వృత్తి క్రియ గాదు. జ్ఞానమే. ప్రమాణ జన్యమైన దగుటవలన. అందువలన నహంకారాద్యనుసంధానము దోషము గాదు. ఉపాసన వస్తుప్రమాణ సిద్ధమై పురుష యత్నాధీనము. అహమాకారవృత్తి మనోరూపమైన ప్రమాణజన్యమగుట వలనను, వస్తుతంత్ర మగుట వలనను. ఈ ప్రకారము బాహ్యవిషయముల యపరోక్ష వృత్తిచే నావరణనాశము సిద్ధమైనది. దీనికి శుక్తి రజత మను స్థలమున పట్టకపోవుట నాశంకించి చెప్పబడుచున్నది.

కొందరు 'ఇదం' అను వృత్తిచే ఇదమంశగతమగు నజ్ఞానము పోయినను శుక్తిగతమగు యజ్ఞాన మట్లే యుండుట వలన రజతాధ్యాస కుదురు ననిరి.

శుక్తియందు తోచిన రజతమునకు ఇదమంశాజ్ఞానమే యుపాదాన కారణము. (ఏది లేని దా వస్తువు సిద్ధింపదో యది యుపాదాన కారణము.) 'ఇదం' అను వృత్తిచే నావర

కాంశ సహింపినను విశేషాంశ యుక్తి యుండుటవలన రజత భ్రమ కలుగుచున్నదని కొందరి మతము.

కొందరు రజత జ్ఞానముకన్న వేరైన ఇదమాకారవృత్తి లేదనియు, గావున దానివలన ఆవరణాభిభవ మగుననుట ఆధార రహితమని కవితార్కిక చక్రవర్తి మతము.

అధిష్ఠాన జ్ఞానమే యధ్యాస కారణ మగుటవలన రజతాధ్యాస కారణము ఇదమాకారవృత్తి యొకటియే. ఆరోపితమైన రజతము సాక్షిచే ప్రకాశింప జేయ దగినదని కొందరి యభిప్రాయము.

రెండు జ్ఞానముల నంగీకరించినప్పుడు రజతాధ్యాసకు కారణమైన ఇదమంశవృత్తి యొకటి. రెండవది ఇద మధ్యస్థ రజతముల రెంటిని తాదాత్మ్యముగాచే తెలిసికొనునది.

అధ్యాసకు పూర్వమునందు గలిగిన ఇదమాకారమైన వృత్తి మానసిక మైనది. రజతాకారవృత్తి ఇదమాకార వృత్తితో కూడుకొనిన చైతన్యమందున్న యవిద్యా పరిణామ రూప మగుటవలన నవిద్యావృత్తి.

### ౧౭ అపరోక్షానుభూతికొఱకు వృత్తినిర్గమ వాదము

బయలువెడలని వృత్తితోకూడుకొనిన సాక్షిచైతన్యము చేతనే సకల విషయ ప్రకాశము కుదురుచుండగా వృత్తి నిర్గమ మనవసర మని కింత రాగా చెప్పబడుచున్నది.

అపరోక్షమునందు (ప్రత్యక్షము) విషయాధిష్ఠానమగు చైతన్యాభివ్యక్తికొఱకు వృత్తినిర్గమ మంగీకరింప బడినది. పరోక్ష స్థలమునందు (అనుమానము) వృత్తి బయలువెడలుటకు విషయము ప్రత్యక్షముగ లేదు. కావున బయలువెడలని వృత్తితో కూడుకొనిన చైతన్యమే విషయముల ప్రకాశింప జేయుచున్నదని కొందఱి యభిమతము.

అహంకారాదులు చైతన్యముతో సంబంధముగల వయినచో ప్రత్యక్షముగ కనబడు చుండుటవలన ఘటాది ప్రత్యక్షమునకుగూడ వృత్తినిర్గమము స్వీకరింపబడు చున్నది.

ప్రత్యక్షమైన గంధము మొదలగు వానియందలి స్పష్టత వృత్తిచే ప్రకటితమైన చైతన్యముతోటి తాదాత్మ్యము (ఏకీభావము) చే నగుచున్నది. అట్లే స్పష్టముగా గోచరించుటకు వృత్తి నిర్గమ మంగీకరింపవలెనని కొందఱి మతము.

ఇంతవరకు విషయముయొక్క యావరణ తిరస్కృతియే స్పష్టత యని తెలినది. అట్టి స్పష్టత బహిర్గతము కాని వృత్తిచేతనే సిద్ధించుచుండగా వృత్తి నిర్గమముయొక్క యావశ్యకత యేమి? అని శంకరాగా చెప్పబడుచున్నది.

వృత్తి నిర్గమము నంగీకరింపనిచో జ్ఞానాజ్ఞానములకు గల విరోధము నిరూపింప శక్యముగాదు. కావున యారెంటికిని విరోధము నిర్వహింపబడదు. ఏయజ్ఞానము యేపురుషుని గూర్చి యున్నదో అనుదానిచే ప్రయోజనము చెప్పబడినదనిన పరోక్షజ్ఞానముచే గూడ విషయగతమగు యజ్ఞానము

నశింపవలసివచ్చును. వృత్తినిర్గమన మంగీకరించిన యేయజ్ఞానమేపురుషునిగూర్చి యేవిషయమును నావరించుచున్నదో అది యా పురుషుని సంబంధమగు యజ్ఞానాశ్రయ చైతన్యముతో కలసి యుండును గనుక యాత్మాకారజ్ఞానముచే తిరస్కరింపబడును గాన వృత్తినిర్గమము స్వీకరింపదగినది.

విషయగతమగు నజ్ఞానము దానితో సమానాధారము గల జ్ఞానముచే నివర్తించునని వృత్తినిర్గమమే చెప్పినట్లగును. గానాశ్యమగు చీకటి సమానాధారముగల దీపముచే నశింపచేయబడుట సర్వానుభవసిద్ధము. కనుక విషయగతాజ్ఞానాభిభవమునకు వృత్తినిర్గమన మవసరము.

విషయగతాజ్ఞానావరణమును తొలగించుటకు వృత్తినిర్గమన మవసరము లేదనియు, తద్గత చైతన్యముతోటి సంబంధమునకు వృత్తినిర్గమన మవసరమని కొందరి మతము.

ఈ ప్రకారము ప్రత్యగ్బ్రహ్మాభేదమునందు సర్వవేదాంతవాక్యములకు తాత్పర్యము నిర్ణయించుటవలన జీవబ్రహ్మైక్యము సిద్ధించుచున్నది.

## ద్వితీయ స్తబకము

### ౧ శ్రుతి ప్రత్యక్ష ప్రమాణ ప్రాబల్య దౌర్బల్య వాదము

పూర్వ స్తబకమునందు వేదాంతముల కన్నిటి కద్వైత బ్రహ్మయందు సమన్వయము నిరూపించి దానిని దృఢపరచుటకు నితర ప్రమాణములతో విరోధమును త్రోసిపుచ్చదలచి ప్రపంచమందున్న సత్త్వము ప్రత్యక్షమునకు విరుద్ధముగ నున్నందున వేదాంతముల క ట్ట బ్రహ్మయందు సమన్వయ మెట్లని శంకరాగా చెప్పబడుచున్నది.

తత్త్వ శుద్ధి కారులు — ప్రత్యక్షముగా గన్పడు ఘటాదులను, వాని సత్త్వమును గ్రహించిన యెడల విరోధము వచ్చును. కాని ఘటాదులను గాక వాని కాధారముగు కేవల సత్త్వమునే గ్రహించిన విరోధము లేదు. భ్రమ స్థలమున యేవిధముగ నింద్రియము లధిష్ఠానమునే గ్రహించినను, భ్రాంతివలన నితరవస్తువు గోచరమగునో యట్లే యింద్రియములు సత్త్వమునే గ్రహించును గాని ఘటాది ప్రపంచము ప్రాతిభాసికముగా గోచరించును. కావున ప్రత్యక్షముతో విరోధము లేదు.

న్యాయ సుధయందు ఘటాది ప్రపంచము ప్రత్యక్షముగ తెలియబడినను విరోధము లేదు. ఏలనన ఘటస్సన్ పటస్సన్ ఇత్యాది వాక్యములందు గల సద్బుద్ధి కధిష్ఠానమగు బ్రహ్మసత్తయే విషయమగుటవలన విరోధము లేదని చెప్ప బడినది.

సంక్షేప శారీరకమునందు— ప్రత్యక్షము (ఇంద్రియములు) ఘటాద్యర్థస్త విషయములతో కూడుకొనిన సత్వమును గ్రహించినందున సత్వముయొక్క తత్త్వమును చెప్పుటకు సమర్థమైనది గాదు. (బాహ్యవిషయముల గ్రహించినదగుటవలన.) అందువలన సత్వతత్త్వము శ్రుతిప్రమాణముచే తెలియదగినది. కావున శ్రుతిప్రత్యక్షములకు విరోధము లేదు.

కొందరు ప్రత్యక్షము వ్యవహారకాలమున గోచరించు దానినే గ్రహించును. అందుచే ప్రత్యక్షముచే తెలియదగిన సత్వము ఘటపటాది జాతిరూప సత్వముగాని త్రికాలాబాధ్యమగు సత్వముగాదు. వ్యావహారిక మందలి జాతిరూపసత్వము మిథ్యారూప మగుటవలన శ్రుతిప్రమాణముతో విరోధము లేదనిరి.

సత్వము రెండు విధములు. బ్రహ్మజ్ఞానము గలుగు వరకు బాధింపబడకుండుట యొకటి. ఎప్పుడును బాధింపబడకుండుట రెండవది. ఇందు ప్రత్యక్షముచే జ్ఞానపర్యంతము బాధింపబడని సత్వమును గ్రహించినను త్రికాలాబాధ్యమగు సత్వము శ్రుతి ప్రమాణముచేతనే తెలియ దగినదగుటవలన రెంటికిని విరోధములేదు. శ్రుతి ప్రత్యక్షములకు విరోధమున్నను సంశయాది దోషములతో కూడుకొనిన దగుటవలన ముందుగా ప్రవర్తించినదయ్యు తదనంతరమైన నిర్దుష్టమగు శ్రుతి ప్రమాణముచే బాధింపబడునని వేరొకమతము.

భామతీకారులు తాత్పర్యముగల శ్రుతికూడ ప్రబల ప్రమాణమనిరి.

వివరణవార్తికకారులు శ్రుతియే ప్రబలప్రమాణ మనిరి.

## ౨ శ్రుతిప్రత్యక్షోపజీవ్యోపజీవక భావవిరోధ నిరాస వాదము

వర్ణపదాదుల రూపమైన దాగమము. కావున వర్ణాను లచే జీవింపజేయబడినది. అట్టి వర్ణాది ప్రత్యక్షమే యాస్తిలియు బ్రహ్మజ్ఞాన హేతు వగుటవలన ప్రత్యక్షముకంటె యాగమ మెట్లు ప్రబలమైనది? ఉపజీవకము లేనప్పు డుపజీవ్యముగాడ లేకుండబోవునుగదా యని శంక రాగా చెప్పబడుచున్నది.

అర్థమును బోధించు సామర్థ్యము లేని వాక్యమువల్ల శబ్దముచేనగు యథార్థ జ్ఞానముగలుగదు గాన వాక్యమునకు యోగ్యత అవసరమైయున్నది. అట్టి యోగ్యత యవసరమైనను, వ్యావహారిక సత్యముగుట వలనను, ప్రయోజనకారి యగుటవలనను యుపజీవ్య విరోధము లేదు. 'నేహ నానా' యను శ్రుతిచే జగత్తుయొక్క పారమార్థికసత్తా నిషేధింప బడినది గాని వ్యావహారిక సత్త్వము నిషేధింపబడనందున వర్ణ పదాదుల నాశశంక కవకాశము లేనందున యుపజీవ్య విరోధము లేదు.

కొందరు బ్రహ్మయందు పారమార్థిక సత్తను జగత్తునందు వ్యావహారిక సత్తను, శుక్తి రజతాదులందు ప్రాతిభాసిక సత్తను నంగీకరింపలేరు. అధారముగ బ్రహ్మసత్త ననుసరించియే ప్రపంచమునందును, శుక్తిరజతాదులందును సత్త కుదురును గాన సత్తాభాసకల్పనము వ్యర్థము. ఈ విధముగ ప్రపంచసత్త నిషేధింపబడినను విరోధము లేదు.

ఈ ప్రకారముగా బ్రహ్మమునందలి పారమార్థిక సత్త కన్న వేరగు సత్తాభాస నంగీకరింపక పోయిన దూరము

దున్న యథార్థ రజతమునకు రజతాభాస ఎట్లంగీకరింపబడు చున్నదని శంక రాగా దూరమందున్న రజతము ప్రత్యక్షము గాదు గావున శుక్తియందు తోచిన రజతాభాసమని చెప్పబడి నది. దీనినిబట్టి దూరమందున్న వస్తుభ్రమ కలిగినపుడు నిర్వ చింప వీలుగాని విషయ ముత్పన్నమగునను నియమము చెప్పబడినది.

## 3 ప్రతిబింబమునకు బింబముతో నభేద భేదములనుబట్టి సత్యత్వ మిథ్యాత్వ వాదము

ముఖప్రతిబింబ భ్రమస్థలమున ముఖమునకు సన్నికర్ష (సమీపసంబంధము) లేకుండిన అద్దమునందు బింబభూత ముఖముకంటె వేరైన రూపము గోచరించుచున్నది. అనగా బింబాతిరిక్త మగు ప్రతిబింబముగాన మిథ్యారూపమైనది. అట్లే బ్రహ్మప్రతిబింబమగు జీవుడును బ్రహ్మభిన్నమైన మిథ్యా రూపం బగుటవలన ముక్తి బొందగలుగుట యసంగత మగు నని యాశంకించి సమాధానము చెప్పబడు చున్నది.

వివరణ మతానుసారులు పై జెప్పిన యాశంక యద్దమునం దధ్యాస యుండిన బొసగును. కాని యట్లు లేదు. ముఖమున కద్దమునం దభిఘాతింపబడి మరలిన దృష్టికి సమీ పమునం దుండుటవలన. కాని నాముఖ మద్దమునందు ప్రకా శించుచున్నదిగాని యద్దమునందు ముఖము లేదను యనుభ వమువలన ముఖ మద్దమునం దుండుట యనునది భ్రమ యని చెప్పిరి.

బింబ ముఖముకంటె భిన్నముగాను, బింబముఖముతో తుల్యముగాను ప్రక్కనున్న వారలచే చూడబడు అద్దమందలి ప్రతిబింబము బింబముఖముకన్న వేరైన దగుటవలన మిథ్యా రూపమైనదే. రజతముకన్న శుక్తి (ముత్తెపుచిప్ప) యందు దోచిన రజతమువలె అద్దమునందలి నాముఖమను ప్రతిబింబ మునందలి బింబవ్యక్త్యనుగము గౌణము (కల్పితము) కావున ప్రతిబింబము మిథ్యారూపమైనదని యద్వైత విద్యాకారుల మతము.

ఇందు జీవత్రయ మంగీకరింప బడుటవలన ప్రతిబింబ జీవుడు మిథ్యా రూపుడైనను అవచ్ఛిన్న జీవుడు సత్యమైన వాడగుట ముక్తి బొందగలుగుట కుదురును.

అద్దము యెదుట గాన్పించు చుండుటవలన యుపాదానాజ్ఞానము నశించుటవలన ప్రతిబింబభ్రమ (అధ్యాస) యెట్లు? అని యాశంకించి యద్దము యెదుట గాన్పించినందున నద్దవిషయక మగు నజ్ఞానము నశించినను బింబ మగు ముఖము సమీపమం దుండుటవలన విక్షేపాంశ నశించనందున విక్షేప శక్తితో కూడుకొనిన జ్ఞానమే ప్రతిబింబమున కుపాదాన కారణమని కొందరి మతము. విక్షేప శక్తితో కూడుకొనిన యజ్ఞానము ప్రతిబింబోపాదానముగాదు. ముందుగా నద్దము కన్పించుటవలను, పిమ్మట బింబసామీప్యమువలన ప్రతిబంధకము లేకపోవుటచే విక్షేపాంశ నశించినదగుచుండగా ప్రతిబింబము గన్పింపక పోవలసి వచ్చును. కావున విక్షేపశక్తితో కూడుకొనిన మూలాజ్ఞానమే ప్రతిబింబోపాదానము. ఇట్లు

చెప్పిన దోషము సమానమే యనికాదు. ఏలనన బాహ్య విషయవృత్తులకు వానివాని విషయములతో కూడుకొనిన చైతన్యమునందు మూలాజ్ఞానావరణశక్తిని తిరస్కరించినను విక్షేప శక్తియింకా నివర్తింపక పోవుట వలన దోష సామ్యము లేదు. అట్లయిన బింబమును తొలగించినప్పటికి బ్రహ్మజ్ఞానము గలుగువరకు యుపాదానకారణ మున్నది. గాన ప్రతిబింబము భాసించవలెనని యాశంకించి బింబ సాన్నిధ్యరహితమగు నదము మూలాజ్ఞానమును నివర్తింపజేయునదైనను స్వవిరుద్ధమగు నజ్ఞానకార్యమునుగూడ నివర్తింపజేయును.

## ౮ స్వప్నాధిష్ఠానవాదము

స్వప్నముగూడ యహంకారముచే కప్పబడిన నవస్థారహితమగు శుద్ధ చైతన్యమునందే యారోపింప బడుటవలన మూలాజ్ఞానమే యుపాదానకారణముగాగలది. ఆగన్తుకముగ (మధ్యయందు) వచ్చిన నిద్రాదులచే జనించుటవలన ప్రాతిభాసికము, బ్రహ్మ జ్ఞానముచేతనే బాధింప దగినది. అట్లైన జాగ్రత్కాలమున గోచరించుటలేదేల? అని ప్రశ్నించుకొని స్వప్నము బ్రహ్మజ్ఞానముచే బాధింపదగినదైనను జాగ్రత్కాలమున తిరోధానము నొందుచున్నది. నిద్రాది దోషసాన్నిధ్యము లేకపోవుటవలన. కావున జాగ్రత్కాలమున గాన్పింపదు, అని కొందరి మతము. మరికొందరు మెలకువ రాగానే స్వాప్నిక పదార్థము లన్నియు బాధింప బడుచున్నవను భాష్యమువల్లను జాగ్రత్తునందు స్వప్నము లేనిదగుటవలనను

స్వప్నాధ్యాసకు మేల్కొనుటచే నివర్తకమనిరి. బ్రహ్మజ్ఞానముకన్న వేరైన జ్ఞాననివర్త్యమగుటవలన ప్రాతిభాసిక మనిరి.

ఉపాదానాజ్ఞానమున్నప్పటి భ్రమరూపమైన జాగ్రద్జ్ఞానముచే స్వప్నభ్రమ, రజ్జువునందు గలిగిన దండమను భ్రమచే సర్పభ్రమ బాధింపబడినట్లు బాధింపబడును.

జాగ్రత్కాలమున భోగముల కలిగించు కర్మ విరమించిన దగుచుండగా వ్యావహారిక మగు జగజ్జీవుల నావరించి మూలాజ్ఞానము యొక్క యవస్థా విశేషమగు నిద్ర స్వప్న ప్రపంచమునకు నుపాదాన కారణమగుచున్నది. గాని మూలాజ్ఞానముగాదు. మరల జాగ్రత్కాలమునం దనుభవింప దగిన కర్మ ప్రేరేపింప వ్యావహారిక జీవస్వరూప జ్ఞానమువలన స్వప్నోపాదానమగు నిద్రారూపమైన యజ్ఞానము తొలంగుటవలన స్వప్నము నివృత్తిఁ జెందు చున్నదని కొందరి మతము.

అహంకారావృత్తమైనట్టిగాని, శుద్ధమైనట్టిగాని బ్రహ్మ యందు స్వప్నాధ్యాస కుదురదు. ఎందువలననగా నహంకారావృతమైన బ్రహ్మయందనిన నేను ఏనుగును, లేక ఏనుగు గలవాడనని ప్రకాశింప వలసివచ్చును. శుద్ధమైన బ్రహ్మయందనిన జీవసంబంధమునకు చక్షురాదీంద్రియవృత్తి యవసరము అని యాశంకించి యన్తఃకరణమునకు బాహ్య స్వాతంత్ర్యము లేకపోయినను (చక్షురాది వృత్త్యపేక్ష లేక ప్రకాశించుట) దేహములోపల స్వాతంత్ర్య ముండుటవలన. అన్తఃకరణవృత్తి నిద్రాదోషముతో గూడుకొనినదై గోచరించి

నప్పుడు శుద్ధ చైతన్యమునందు దాని నావరించిన యవిద్యా పరిణామము స్వప్నాధ్యాస యని వివరణోపన్యాస కారుల మతమై యున్నది. ఇంద్రియములకు జీవునితో సాక్షాత్సంబంధ ముండుటవలన నింద్రియవృత్త్యపేక్ష లేదు.

కొందరు అవిద్యాప్రతిబింబ మగు శుద్ధచైతన్యమునందే స్వప్నాధ్యాస యనిరి. శుద్ధచైతన్యము స్వయం ప్రకాశమానముగాన అధ్యాసను చక్షురాదీంద్రియవృత్త్యపేక్ష లేకయే ప్రకాశింపజేయును.

అహంకారముతో కూడికొనిన చైతన్యమునందు స్వప్నాధ్యాస యయిన 'నేను ఏనుగు' నను జ్ఞానము కలుగవలసి వచ్చును. కాని యహంకారావచ్ఛిన్నమైన ప్రతిబింబ చైతన్యమునందు గలుగుటవలన పైజెప్పిన దోషమునకవకాశము లేదు.

ఈ ప్రకారము స్వప్నాధ్యాస కారణమునందలి మతభేదముల నిరూపించి శుక్తియందు తోచిన రజతమునకు (రజతాధ్యాసకు) కూడ నిట్లే చెప్పిరి.

## ౫. స్వప్న పదార్థానుభవవాదము

శుక్తి రజతాది స్థలములందు చాక్షుషానుభవము (కంటికి కన్పడుట) ప్రత్యక్షముగ గాని అధిష్ఠానము (ఆధారము) ద్వారాగాని సమర్థించ వచ్చును. కాని స్వప్నములో గోచరించిన గజాదుల యనుభవము నెట్లు సమర్థింప దగిన

దని యాశంక రాగా విచారింపబడు చున్నది. స్వప్నా వస్థ యందు చక్షు రాదీంద్రియములు యుండవు గావునను, స్వప్నములో నింద్రియకల్పన మంగీకరింపక పోవుటవలనను, చాక్షుషానుభవము భ్రమయే.

దృష్టి సృష్టివాదము (చూచునపుడే బాహ్యవస్తువు కల్పింప బడుచున్నదను వాదము) ననుసరించి చూచుకాలము ననే సృష్టి యనిన దృష్టికి పూర్వము ఘటమునందు ఘటమను పదమున కర్థమగు వస్తువు లేనందున దాని సామీప్య (దగ్గర) సంబంధము లేకపోవుటవలన స్వప్నము నందువలె జాగ్రత్కాలమునను చాక్షుషానుభవము భ్రమయే.

## ౬ దృష్టి సృష్టి కల్పక వాదము

ఈ దృష్టి సృష్టి వాదమునందు సమస్త జగత్తును కల్పించునది 'యుపాధితో కూడుకొనిన యాత్మయా? ఉపాధితో కూడుకొనని యాత్మయా' అని ప్రశ్నించుకొని మొదటి పక్షమున (నిరుపాధికమగు నాత్మ కల్పకమని యంగీకరించిన) ముక్తుడుగూడ నిరుపాధికు డగుటవలన జగత్కల్పకుడు కావలయును. రెండవ పక్షమున ఉపాధియే సిద్ధించదని యాశంకించి యవిద్యా పరంపర నంగీకరించి కొందరు పూర్వ పూర్వావిద్యచే నావరింపబడిన యాత్మ తరువాతదైన యవిద్యా ప్రపంచమునకు కల్పక మనిరి.

కొంద రవిద్యాదులు స్వయముగా ననాదులు గాన నవిద్యాతిరిక్తమగు యాత్మయే కల్పకమని చెప్పిరి.

కొందరు దృష్టియే ప్రపంచ కల్పక మని దృష్టికంటె దృశ్యమునకు (కనబడుదానికి) భేదము చెప్పుటకు ప్రమాణము లేకపోవుటవలన ననిరి.

దృష్టి సృష్టి వాదమునందు కల్పింపబడిన జగత్తు కధ్యాస కారణములు లేకపోవుటవలన భ్రాంతి కల్పితము కానప్పటికిని సదసద్విలక్షణ మగుటవలన జగత్కల్పన మిథ్యారూపమైనదని కొందరి మతము.

2 మిథ్యయైనను వ్యావహారిక సత్యార్థక్రియాకారిత్వ వాదము

దృష్టి సృష్టి వాదమునందును, సృష్టి దృష్టి వాదమునందును జగత్తునకు మిథ్యాత్వ మంగీకరింప బడుటవలన మిథ్యయగు ప్రపంచమునకు వ్యవహార మెట్లని శంకించి స్వప్నమునందలి పదార్థములు మిథ్య యయినను స్వప్నకాలమున నెట్లు వ్యవహారయోగ్యము లగుచున్నవో అట్లే జగత్తునందలి పదార్థములుగూడ నజ్ఞాన ముండునంతవరకు మిథ్యారూపమైన వైనను వ్యవహార యోగ్యములగుచున్నవని కొంద రనిరి.

కొందరు స్వప్నమునందు గాంచిన సర్పాదులవల్ల గలిగిన భయము వడకు మొదలగునవి మేల్కొనినపిమ్మటగూడ గనబడుచుండుటవలన వస్తువులకు వాని పనులకు (కార్యములకు) సమానస్థితి యుండవలయు నని నియమము లేదనిరి.

ఇంటిలో భాగమున నున్నవారిచే ఘటాదులను చూడదగిన ప్రకాశము గల ఇంటిలోని కకస్మాత్తుగా వచ్చిన పురు

షునిచే నారోపింపబడిన చీకటి యీ పురుషుని కూర్చి ఘటాదుల నావరించు టాదిగా గల వ్యవహారమునకు యోగ్యమగుచున్నది.

సత్య మనగా వ్యవహార యోగ్య మని కాదు. అట్లైన వ్యవహారము లేని కాలమున ఘటాదు లసత్యములు కావలసి వచ్చును. కావున సత్యమైనను అసత్యమైనను ఆ వస్తువు (వ్యక్తి) ఉండుటయే. మిథ్యారూప మైన దైనను వ్యవహార యోగ్య మగుటవలన నని కొందరి మతము.

అసత్య మైన పదార్థముకూడ వ్యవహార యోగ్యమైన. ఎండమావులలోని నీటిచే దప్పి తీర్చుకొనుట మొదలగు వ్యవహారము జరుగ వలయు నని యాశంకించి అప్పుడు తోయత్వజాతి లేకపోవుటవలన వ్యవహార యోగ్యము కాదని తత్త్వశుద్ధికారులు చెప్పిరి. ఏల నన — ఎండమావులయందు తోచిన జలము సంస్కారమువలన నైనది. అన్యథా ఖ్యాతి నంగీకరింపనందున తోయత్వజాతిని తలంపక నీరు కోరినవాడు ప్రవృత్తుడు కాడు గనుక తోయత్వజాతి యుండి అయినను అధిష్ఠానజ్ఞానముచే జలమునకు బాధ (లేకపోవుట) కలుగుట వలన వ్యవహార యోగ్యము కాలేదు.

### ౮ మిథ్యాత్వము మిథ్యయైనను ప్రపంచమిథ్యాత్వమునకు హాని లేదను వాదము.

మిథ్యాత్వము మిథ్యయైన జగత్తుకు సత్యత్వము వచ్చును. దానివలన నద్వైతమునకు భంగము వాటిల్లునని.

మధ్వ మతానుసారులు చేసిన యాక్షేపణ సరి యైనది గాదు. ఏలనన జగత్తునకు సమానస్థితిగల మిథ్యాత్వము సత్యత్వమును గ్రోసిపుచ్చునని అద్వైత దీపికాకారులు చెప్పిరి.

## ౯ ఔపాధికమగు జీవభేదముచే సుఖదుఃఖాదుల కలయిక (సాంకర్యము) లేకుండుటను నిర్ణయించుట

అచేతనమగు జగత్తు మిథ్యయైనను ముక్తి పొందదగు చేతనులగు జీవులకు మిథ్యాత్వము కుదురదు గావున సుఖదుఃఖాది వైచిత్ర్యముచే భిన్నులగు జీవులచే బ్రహ్మకు సద్వితీయత్వము (రెండవ వస్తువు గలిగియుండుట) రాదా యని ప్రశ్నించుకొని సమాధానము చెప్పబడుచున్నది.

బ్రహ్మకు జీవునితో సద్వితీయత్వము రాదు. జీవులకు పరస్పరభేదము లేకపోవుటవలన అట్టిన సుఖ దుఃఖాది వైచిత్ర్య మెట్లు అని యాశంక రాగా యంతఃకరణభేదముచే సుఖాది వైచిత్ర్యము కొందరు చెప్పిరి.

దీనిపై మరల యుపాధి భేదమున్నను, యుపాధిచే నావరింపబడిన సుఖదుఃఖాదుల కాశ్రయములగు జీవుల కభేదము చెప్పుటవలన సుఖదుఃఖాది నిర్ణయ మెట్లని శంక రాగా కొందరు, శ్రుతియందు సుఖదుఃఖాదు లన్నియు అంతఃకరణ ధర్మములని చెప్పబడుటవలన జీవుడు (ఆత్మ) ఉదాసీనుడని జెప్పబడుటవలనను యుపాధియగు యంతఃకరణ భేదముచే సుఖదుఃఖాది వైచిత్ర్యము కుదురు ననిరి.

అట్టైన నసంగాత్మకు (సంబంధములేని ఆత్మకు) నేను సుఖము గలవాడ నను యనుభవ మెట్లని శంకరాగా భయపడ నవసరము లేని త్రాటియందు భయంకర మైన సర్ప తాదాత్మ్యము నారోపించుటచేత ఇది భయంకరము గానున్న దని యెట్లు అభిమానించుచున్నాడో అట్లే యసంగాత్మయందు భోక్తయగు (అనుభవించువాడు) అహంకార తాదాత్మ్యముచే భోక్తృత్వాభిమానము కుదురు ననిరి.

జడమగు యన్తఃకరణమునకు భోక్తృత్వము కుదురదు కావున యన్తఃకారణాదులం దారోపింప బడిన చిదాభాసుడు బంధాదుల కాశ్రయమనియు అన్తఃకరణ భేదముచే సుఖదుఃఖాది భేదముల నిర్ణయమని కొందరనిరి.

జపాకుసుమ పుష్పసమీపమందుండుటవల్ల స్ఫటికము నందెఱ్ఱతనమువలె భోక్త యగు నన్తఃకరణ సమీపమందుండుటవలన శుద్ధమైనయాత్మయందు భోక్తృత్వమారోపింప బడుచున్నది. అందువల్ల బ్రహ్మ యొక్కటియయ్యు యుపాధి భేదమువలన సుఖాది వ్యవస్థ (విభాగము) యని కొందరనిరి.

ఆశ్రయ భేదమువలన విరుద్ధ ధర్మవిభాగము గలిగినను ఉపాధిభేదముచే శుద్ధబ్రహ్మయందే భేదము చెప్ప వచ్చును. అద్దము మొదలగు వానియందలి ప్రతిబింబము లాశ్రయభేదముచే వేరువేరుగా గోచరించునట్లని కొందరి యభిప్రాయము.

## ౧౦ జీవుల కన్యోన్య సుఖదుఃఖాదుల చింత లేకుండుటకు తగిన యుపాధి నిరూపణము

ఈప్రకారము సుఖదుఃఖాది విభాగ నిర్ణయము కుదురు

నని చెప్పి, జీవులకు పరస్పర సుఖదుఃఖాదిచింతన లేకుండుటకు గల యుపాధి యేది యని విచారింపబడుచున్నది.

చేతులు మొదలగు అవయవములును భోగాశ్రయ ములు గావున వానిభేదముచే కూడ సుఖదుఃఖాది చింతన లే కుండుటకు కారణము కావలెను. కాని అది ఇష్టము కాదు. అట్లైనయెడల కాలియందు గ్రుచ్చుకొనిన ముల్లును తీసివేయు టకు చేయి ప్రవర్తింపగూడదు. హస్తముచే ఛేదింపబడినజీవు నికి బాధ గోచరించదు గనుక. అనిన అట్లు కాదని చెప్ప బడుచున్నది.

హస్తావచ్ఛిన్నమగు (చేతిచే ఛేదించిన) ఆత్మ యా బాధను చింతించక పోయినను అవయవావయవులగు పాద శరీరముల కభేద మగుటవలన పాదమునందు బాధ గలవాడ నని శరీరముచే ఛేదింప బడిన ఆత్మకు చింతన గలుగుట వలన హస్తవ్యాపారము గలుగు చున్నదని కొందరు, శరీరభేదము, మనోభేదము ననుసరించియు, అజ్ఞానభేదముచే ననియు, కొం దరు చెప్పిరి.

అందువలన జడరూపమైన జగత్తు మిథ్య యగుటవలన జీవులకు బ్రహ్మభేదము చెప్పుటవలన వేదాంతము లన్నియును బ్రహ్మయందే సమన్వయ మగుచున్న వని చెప్పడ మైనది.

# తృతీయ స్తబకము

## ౧ కర్మలకు విద్యోపయోగ విధమును జెప్పు వాదము

ప్రథమ స్తబకమునందు వేదాంతముల కన్నిటికి నద్వితీయ బ్రహ్మమునందే తాత్పర్య మనియు, రెండవ స్తబకమున నవిరోధ నిరూపణము జేసి అట్టి బ్రహ్మప్రాప్తికి జ్ఞానమే పరమ సాధనముగాని ఇతరకర్మములు గావని చెప్పిన స్మృతియందు కర్మచే జనకాదులు ముక్తిబొందినట్లు స్మరింప బడుటవలన కర్మచేగూడ బ్రహ్మప్రాప్తి గలదని ఊహించి కంఠమునందలి యాభరణములు మరచిన వానికి సమీపమునందున్నను తదజ్ఞానమె పోయిన దనుకొనుటకు కారణ మైనట్లు నిత్యసిద్ధముగు బ్రహ్మ అజ్ఞానవశమున సిద్ధము గానట్లు గోచరించుట వలన, అజ్ఞాన నాశమే బ్రహ్మప్రాప్తికి హేతువగుటవలన జ్ఞానమే బ్రహ్మప్రాప్తి కుపకరించునుగాని కర్మగాదు. స్మృతి వాక్యము కర్మజ్ఞానమునకు పరంపరగా సాధనమగుటవలన విరోధము లేదు.

ఐన కర్మ ఎక్కడ యుపయోగ పడు నని సంశయము రాగా వాచస్పతిమిశ్రులు బ్రహ్మను తెలిసికొనవలె నను ఇచ్ఛ (కోరిక) గలుగుట కుపయోగ పడునని, జ్ఞానమున కుపయోగ పడునని వివరణానుసారులును చెప్పిరి.

## ౨ ఆశ్రమకర్మలే విద్యోపయోగమను వాదము

కొందరు బ్రహ్మచర్యాద్యాశ్రమ కర్మలే విద్యోప

యోగములుగాని విధురాదులచే ననుష్ఠింపబడిన కర్మలు గావనిరి.

మరికొందరు కల్పతరువులో చెప్పబడినట్లు విధురాది కృతకర్మలను జ్ఞాన సాధనములని చెప్పిరి.

నిత్యకర్మల వలన పాపములు పోవునని శ్రుతిచెప్పుట వలన పాపములు పోగొట్టుటయే జ్ఞానకారణముగాన నిత్య కర్మలే జ్ఞానసాధనములని కొందఱి మతము.

కామ్యాది కర్మలు ఫలాభిసంధులు బుద్ధి భేదించును. కావున ఫలాపేక్ష లేక చేసిన యజ్ఞాదులును జ్ఞానహేతువు లగునని కొందరనిరి.

## 3 సన్యాసమునకు విద్యోపయోగ వాదము

సన్యాసము ఎట్లు జ్ఞానమున కుపకరించుచున్నదని ప్రశ్నింపగా నిత్యకర్మలచే పోగొట్టబడని పాపముల పోగొట్టుట ద్వారా (చిత్తశుద్ధి కలిగించుట ద్వారా) జ్ఞానోపయోగమని కొందరి అభిప్రాయము. కొందరు సన్యాసము జ్ఞాన సాధనములగు శ్రవణాదులలో యొకటిగా జెప్పబడుటవలన శ్రవణోపయోగముద్వారా జ్ఞానమున కుపకరించు ననిరి.

విక్షేపములు మనస్సు నిశ్చలముగాకున్న గాని లోపింపవు. కావున సన్యాసము సర్వవిక్షేపములను త్రోసిపుచ్చుట ద్వారా జ్ఞానోపయోగమని కొందరనిరి.

సన్యాసమును స్వీకరించుటకు త్రైవర్ణికులకు (బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు) అధికారము గలదని కొందరును, శ్రుతి

యందు బ్రాహ్మణులకే అధికారము కన్పించుటవలన బ్రాహ్మణులకే సన్న్యాసాధికారమని కొందరును జెప్పిరి.

## ౮ శ్రవణాధికార వాదము

శ్రవణమునందు సర్వసంగ పరిత్యాగులగుట వలన వ్యాపారాంతర రహితులగు సన్న్యాసులకే ముఖ్యాధి కారము గలదు. ఇతరులు వ్యాపారాంతర మగ్నులగుటవలన గౌణాధి కారులే. వారిచే చేయబడిన శ్రవణము జన్మాంతరమున జ్ఞానమును గలుగజేయును.

## ౯. అముఖ్యాధికారిచే చేయ బడిన శ్రవణము జన్మాంతరీయ జ్ఞానోపయోగమను వాదము

శ్రవణముచేత నగు ఫలము విచారకాలమునందే గలుగును గనుకను, కర్మకులువలె శ్రవణము అపూర్వమును పుట్టించునది గాదు కావునను శ్రవణము జన్మాంతరమందు జ్ఞానమొసంగు నని చెప్పుట కుదురదు. అపూర్వమును పుట్టించుటకు అంగసంపత్తి యవసరము. శ్రవణమునం దట్టి యంగములు లేవుగావున అపూర్వము పుట్టదు. అందువలన జన్మాంతరమందు ఫలమునిచ్చుట కుదురదని యాశంక రాగా విచారింప బడుచున్నది. అముఖ్యాధికారికి తెలిసికొనవలెనను యిచ్ఛ గలుగుటకు కారణభూతమైన యజ్ఞాది కర్మలవల్ల గలిగిన యపూర్వమే జ్ఞానపర్యంతము వ్యాపించును. కావున నే యపూర్వమువల్ల గలిగిన వివిదిష (తెలిసికొనవలెయు

నను కోరిక) శ్రవణమునందు ప్రవర్తింప జేసినచో నదియే జ్ఞానపర్యంతము వ్యాపించును. అందువలన శ్రవణమున కదృష్టకల్పనము లేకపోయిన దనుదోషము లేదు. అని కొందరి యభిప్రాయము.

బ్రహ్మజ్ఞానముకలుగు పర్యంతము మరలమరలచేసిన శ్రవణము నియమ రూపమగు యదృష్టమును పుట్టించును. అందువలన జన్మాంతరమందు జ్ఞానము గలిగించుటలో విరోధము లేదని వివరణాచార్యుల మతమై యున్నది.

కొందరు భక్తితో కూడుకొనినటువంటిన్ని, గురుసుశ్రూషచే బొందబడినటువంటి వేదాన్త శ్రవణముచే ఎనుబది కృచ్ఛ్రము లాచరించిన ఫలమువచ్చునని స్మృతియందుండుటవలన ప్రతిదిన మాచరించిన శ్రవణ మపూర్వద్వారా జన్మాంతరమందు జ్ఞానము గలిగించు ననిరి. ఎట్లన అగ్ని నిమిత్తమైన యాధానమునకు పురుష సంస్కారములందు పరిగణింపబడుటవలన పురుషార్థత్వమెట్లో అట్లే దృష్టఫలము గల శ్రవణముకూడ ప్రతిదినము చేయవలె నను వాక్యముచే నదృష్టఫలముకూడ గలది.

## ౬ నిర్గుణమైన యాత్మకు ఉపాసింప దగియుండుటను జెప్పు వాదము

విద్యారణ్యులు ఆత్మవిద్యయందు శ్రవణమువలె నిర్గుణోపాసనకూడ యుపకారక మని చెప్పిరి.

## ౭. బ్రహ్మ సాక్షాత్కార కారణ వాదము

బ్రహ్మ సాక్షాత్కారమునందు సాధనముల గొన్నిటిని చెప్పి ముఖ్యసాధనము నిర్ణయింప బడుచున్నది. బ్రహ్మసాక్షాత్కారమునకు విధురునకు (భార్యారహితునకు) స్త్రీప్రత్యక్ష విషయాన్తె మరలమరల చేయబడిన స్త్రీసంబంధమగు విచారణ యెట్లు సాధనమో, అట్లే బ్రహ్మవిషయక జ్ఞానపరంపర సాధన మనిరి.

మఱికొందరు బ్రహ్మ సాక్షాత్కారమునకు మనస్సు కారణమనియు, ప్రసంఖ్యానము (జ్ఞానావృత్తి) పరంపరా సాధనమనియు చెప్పిరి.

మఱికొందరు మహావాక్య విచారణమే బ్రహ్మ సాక్షాత్కార హేతు వనియు, శ్రుతియందు మనస్సుకూడ బ్రహ్మను తెలిసికొనలేదనియు, మనస్సు సాక్షాత్కారమునకు సాధారణ హేతువనియు, బ్రహ్మ యుపనిషదేకగమ్య మనియు జెప్పిరి.

## ౮. శాబ్దాపరోక్ష వాదము

శబ్దము పరోక్షజ్ఞానమును గలుగజేయునది గావున అపరోక్షజ్ఞానము నెట్లు గలిగించునని శంకించి స్వతముగా నపరోక్ష జ్ఞానమును గలిగించునది కాకపోయినను అగ్నియందు ప్రేల్చబడిన హవ్యము అపూర్వమును వలె భావనాశ్రయము గలదై శబ్దమపరోక్షజ్ఞానమును గూడ గలిగించును.

అట్లుగానిచో పరోక్షజ్ఞానముచే నపరోక్షభ్రమ నశింపనిచో మోక్షము లేకపోవలసి వచ్చునని కొందరనిరి.

నిరంతర ధ్యానమువల్ల మనోవృత్తికి స్పష్టమైన ప్రత్యక్ష సాక్షాత్కారమువలె నిరంతర నిత్యసత్య గూఢమైన వాక్యమువల్ల బ్రహ్మసాక్షాత్కారము కలుగునని కొందరి యభిమతమై యున్నది.

కొందరు బ్రహ్మ ఎప్పుడును అపరోక్షమే కావున బ్రహ్మవిషయమగు వాక్యములచే పుట్టిన జ్ఞానమపరోక్షమే యగు ననిరి.

అద్వైతవిద్యాచార్యులు స్పష్టముగ చైతన్యస్వరూపమే అపరోక్షము. అయ్యది యొక్క బ్రహ్మమునందే యున్నది. ఇతరములగు విషయములందు గౌణముగా నున్నది. విషయములు బ్రహ్మాస్పదము లగుటవలన.

## ౯ అజ్ఞాననివర్తక వాదము

ఘటాదులు విషయములుగాగల చాక్షుషవృత్తిచేతను, ఘటాకారాకారమగు బ్రహ్మచైతన్యముయొక్క అభేద సాక్షాత్కారమువలనను బ్రహ్మ నావరించిన మూలాజ్ఞానము యేల నివృత్తిసెందదు? ఘటాద్యాకారవృత్తికి వ్యక్తమైన చిదంశయందు మూలాజ్ఞానముతో బాటు సమానముగా విషయమగుచున్నదిగదా అని యాశంక రాగా సమాధానము చెప్పబడుచున్నది.

చాక్షుషమగు వృత్తిచైతన్యము విషయముగా గలది గాదు. చక్షుస్సు చైతన్యమును జూడదని శ్రుతి జెప్పుటవలన

HYDERABAD

కొందరు, ఘటాది చాక్షుషవృత్తి చైతన్యము విషయముగా గలది కావచ్చును; కాని బ్రహ్మనావరించియున్న మూలాజ్ఞానమును నివృత్తి చేయ జాలదు. శ్రవణము (విచారణ) తో గూడుకొనిన వేదాంత వాక్యమువల్ల గలిగిన జ్ఞానము బ్రహ్మ నావరించిన మూలాజ్ఞాన నివృత్తి హేతువగు ననిరి.

ప్రత్యగ్బ్రహ్మాభేదము విషయముగాగల తత్త్వమస్యాది వాక్యమువల్ల కలిగిన వృత్తిపదార్థ వివేచనతో గూడుకొనిన స్వరూప సంబంధముచే బ్రహ్మ భిన్నముగ గోచరించు మూలాజ్ఞానమును నివర్తింపజేయును గాని చాక్షుషవృత్తి కాదని కొందరనిరి.

ప్రత్యగభిన్న బ్రహ్మాకారాకారితమైన వృత్తి తనకు కారణమగు యవిద్య నెట్లు నివర్తింపజేయునని యాశంకించి వేణువు (వెదురు) నందు బుట్టిన యగ్ని వేణువు నెట్లు దహించుచున్నదో యట్లే అవిద్యయందు బుట్టిన వృత్తి యవిద్యను దహించునని కొందరి మతము.

## ౧౦ బ్రహ్మాకార వృత్తినాశక వాదము

అవిద్యా నివర్తకమును, అజ్ఞాన కార్యమునగు వృత్తి దేనివలన నివృత్తి? వృత్త్యంతరముచే ననిన అనవస్థాదోషము వచ్చునుగదా యని సంశయమురాగా మూడు యుదాహరణములచే సమాధానము చెప్పబడుచున్నది.

నీటిలో కలుప బడిన చిల్లగింజగంధము (కతక రజము) నీటియందలి బురదను నివర్తింపజేసి తానుగూడ యెట్లునివృత్తి

జెందునో, అగ్ని యేప్రకారముగా గడ్డిని తగులబెట్టి తాను గూడ శమించునో అట్లే వృత్తి తత్కారణమగు నవిద్యను నశింపజేయునని కొందరనిరి. (కాలియినుము పైబడిన నీటిబిందువు దానియందలి బూడిదను పోగొట్టి తానుగూడ నశించునట్లు)

కాలాదృష్టాది కారణాంతరములవల్ల పైజెప్పినవి గలుగుచుండునని వైషమ్యము నాశంకించి ప్రత్యక్షమైన బ్రహ్మయే అజ్ఞానమును, దానికార్యమును, వృత్తిని సూర్యకిరణము సూర్యకాంతమణిద్వారా గడ్డిని తగులబెట్టినట్లు నశింపజేయును గావున ద్వైతాపత్తి రాదని కొందరి మతము.

జ్ఞానమువలన కార్యసహితమైన యజ్ఞానము నశింపదు. అట్లయిన ప్రారబ్ధముగూడ నశించును. దానిచే జీవన్ముక్తి లేకపోవలసి వచ్చును. అందువలన జ్ఞాన మజ్ఞానమాత్రమునే నశింపజేయును. ప్రపంచ ముపాదాన నాశముచే నశించును. ఉపాదాన రహితమగు కార్యముండదు గావున జీవన్ముక్తి సిద్ధి కొరకు ప్రారబ్ధకర్మచే నాశరీర కారణమగు నవిద్యాలేశము ప్రతిబద్ధమగును. అందువలన జీవన్ముక్తి సిద్ధించునని కొందర భిప్రాయపడిరి.

# చతుర్థ స్తబకము

## ౧ అవిద్యాలేశ వాదము

పూర్వస్తబకమునందు ముక్తిసాధన నిరూపణము జేసి ఫలనిరూపణము జేయుటకుగాను జీవన్ముక్తిని సిద్ధింపజేయు నవిద్యా లేశమును గూర్చి విచారింపబడు చున్నది.

కొందరు జ్ఞానమువలన నవిద్యయొక్క యావరణ శక్తియే నశించును. విక్షేపశక్తి ప్రారబ్ధముచే ప్రతిబద్ధమగుట వలన నశింపదు. అదే అవిద్యాలేశమని చెప్పబడుచున్నదనిరి.

సర్వజ్ఞాత్మమునులు బ్రహ్మజ్ఞానముచే జ్ఞాన విరోధియగు నజ్ఞానము లేశముగూడ యుండుట కుదురదు. అట్లవిద్యాలేశము నంగీకరించిన తన్నివృత్తికి జ్ఞానాంతరకల్పనము చేయవలసివచ్చును. కావున జ్ఞానముచే నజ్ఞానము సకార్యముగ నశించుననియు, 'తస్య తావదేవ చిరం' మను శ్రుతి యాత్మజ్ఞానప్రశంసను జెప్పునదిగాని జీవన్ముక్తి గాదు తాత్పర్యము లేనిదగుటవలన అర్థవాదమాత్రమనిరి.

## ౨ అవిద్యానివృత్తి స్వరూప వాదము

బ్రహ్మసిద్ధికారులు మొదలగువారు నిత్యసిద్ధమగు బ్రహ్మకసత్యమును కలిగించెడి యవిద్య లేదు. అవిద్యానివృత్తి యనగా బ్రహ్మస్వరూపమే యనిరి.

ఆనందబోధాచార్యులు, అవిద్యానివృత్తి యాత్మకంటె వేరైనది. అవిద్య సత్తని అంగీకరించిన ద్వైతము స్వీకరించి

నట్లగును. జ్ఞాన నివర్త్యమగుటవలన నసత్తుగాదు. విరోధము వలన సదసత్తుగాదు. అనిర్వచనీయమగు యుపాధి అజ్ఞానము నాపాదించును గావున ముక్తియందును అనుసరింపవలసి యుండును గాన ననిర్వాచ్యముగాదు. వీని కన్నిటికి భిన్నమైన దనిరి. అద్వైత బోధాచార్యులు యవిద్య యనిర్వచనీయమే అయినను అవిద్యాలేశప్రసక్తి లే దనిరి. జ్ఞానకాలమునం దవిద్య నివృత్తి జెందుచున్న దనియు, అది క్షణికము, భావ వికార మనిరి.

## 3 ముక్తి స్వరూప వాదము

అవిద్యానివృత్తి క్షణిక మని చెప్పిన మోక్షము స్థిరమైన పురుషార్థము కాకపోవలసి వచ్చును. అని యాశంకించి అవిద్యా నివృత్తి యే పురుషార్థముగాదు. ఏలనన సుఖదుఃఖములలో యే యొకటియు లేదుగావున. కాని అఖండానందావిర్భావము సంసారదుఃఖవినాశము, పురుషార్థముగా జెప్పబడుచున్నవి. దాని కుపయోగముగ నవిద్యానివృత్తి తత్త్వజ్ఞానముచే సాధింపబడుచున్నది.

చిత్సుఖాచార్యులు దుఃఖాభావమే పురుషార్థముగాదు దుఃఖాభావము స్వరూపసుఖసాక్షాత్కారమునకు ప్రతిబంధకమగుటవలన సుఖశేషము గలది. అందువలన స్వరూపసుఖమే పరమపురుషార్థ మనిరి.

## ౮ బ్రహ్మానందము పొందబడునదను వాదము

ఆనందము బ్రహ్మస్వరూపమగుట నిత్యసిద్ధమగుచుండ నయ్యది జ్ఞానఫలమని యెట్లుచెప్పుట యని యాశంకించి ఆనందము నిత్యసిద్ధమైనను అవిద్యవలన తిరోభూతమైనదై అజ్ఞాననాశానంతరము పొందబడినదివలె యుండుట వలన కంఠమునందలి యాభరణము వలె బ్రహ్మానందము పొంద బడుచున్న దనుట గౌణమే.

సంసారదశయం దానందము లేదు. ప్రకాశించుట లేదను వ్యవహారమువలన ఆవరణము చేతనైన బొందబడక పోవుట యనునది ఆరోపింపబడుచున్నది. విద్యచే నావరణ తొలగిన దగుచుండగా నానందము ప్రాప్తించుచున్నది. కావున ప్రాప్తించక పోవుట, ప్రాప్తించుట యనునవి ముఖ్యములేగాని గౌణములు గావని కొందరి మతము.

సంసారదశయం దానంద మావరింపబడి యుండుట వలన పరోక్షముగ నున్నది. ఆవరణభంగముచే నపరోక్ష మగుటవలన పురుషార్థ మగుచున్నది. సంసార దశయం దానందమునకు స్వరూపజ్ఞానముతో నపరోక్షత యున్నది స్వరూప జ్ఞానాభిన్నము గనుక యని చెప్పగూడదు. వ్యవహార కాలమందలి ఆనందాపరోక్షత కనుకూల మగు చైతన్యా భేదమే యపరోక్షత యనిన నైన పైజెప్పినది కుదురును. అనావృతమైన చైతన్యాభేదమే యపరోక్షత యని జెప్ప బడును, సంసారదశయం దనావృత చైతన్యాపరోక్షత లేదు గాన దోషము లేదని కొంద రనిరి.

చైతన్యానందముల భేద మజ్ఞాన కల్పితము. కావున నజ్ఞాననాశము కాగా చైతన్యానందముల యేకత్వమే అపరోక్షతయని కొందరనిరి.

## ౫. ముక్తునికి బ్రహ్మ భావము

జ్ఞానఫలప్రాప్తి నిర్ణయించి పొందదగిన స్వరూపనిర్ణయము చేయబడుచున్నది. ఇందు ముందుగా యేకజీవ వాదానుసారముగా సమాధానము చెప్పబడుచున్నది. ఏకజీవవాదమునందు ఒక్కజీవుని యజ్ఞానముచే కల్పింపబడిన జీవేశ్వర విభాగము మొదలగు సమస్త ప్రపంచమును జ్ఞానోదయము కాగానే నశించుటవలన నిర్విశేషమగు చైతన్యరూపమున నుండును.

నానాజీవ వాదమునందును, మాయాప్రతిబింబ మీశ్వరుడను మతమందును అవిద్యా ప్రతిబింబమగు జీవున కుపాధినాశముకాగా ప్రతిబింబాంతరమగు ఈశ్వరత్వము కుదురదు గావున బింబమగు చైతన్యరూపు డగును.

అవిద్య యందుగాని, అంతఃకరణ మందుగాని, చైతన్య ప్రతిబింబము జీవుడు బింబమైనవా డీశ్వరుడను మతమందు సర్వముక్తి పర్యంతము పరమేశ్వరరూపముతో నుండు రని అంగీకరింప బడుచున్నది. అనేక దర్పణములందు ప్రతిబింబించిన ముఖము ఒక అద్దము నశించినపుడు ఇతర ప్రతిబింబములకు బింబభూతమై యుండునుగాని, శుద్ధముగా నుండదు. జ్ఞానమున కీశ్వరభావ మొందుటయే ఫలమనిన నదికూడ

దహరా ద్యుపాసనా విశేషమేయగు జ్ఞానముచే నజ్ఞానము నివృత్తికాగా ఆసన్న ప్రాప్తియే ఫలముగా గలదగుటవలన జ్ఞానము దహరాదులకంటె వేరైనది.

ముక్తుడుకూడ యెల్లరు ముక్తినొందువరకు యీశ్వర భావమునొంది యుండు ననునది అజ్ఞాన జీవులదృష్టిచేతనే గాని యథార్థముగా సర్వధర్మ రహితమైన నిత్యశుద్ధ బుద్ధ ముక్తస్వభావంబగు సచ్చిదానందాద్వయాఖండ రసబ్రహ్మ స్వరూపస్థితియే ముక్తియని నిర్ణయింపబడినది,

సమాప్తము

# సాధన గ్రంథ మండలి, తెనాలి.

(స్థాపితము - 1915)

## పోషక వర్గము

### మహారాజ పోషకులు

శ్రీ జిడ్డు లింగయ్యగారు, బందరు.
,, ఈదర వెంకటరావు పంతులుగారు, ఏలూరు.
,, బొంగరాల వీరాస్వామి నాయుడు గారు తెనాలి

### రాజపోషకులు

శ్రీ రూపాకుల శివరామ్‌గారు, కలకత్తా.
,, పొలుట్ల పాలంకయ్యగారు, గుంటూరు.
,, యస్. కె. ప్రకాశరావుగారు, తెనాలి.
,, స్థానం నరసింహారావుగారు, తెనాలి.
,, పులిపాటి వెంకటేశ్వర్లుగారు, తెనాలి
,, దోనేపూడి వెంకట రమణమూర్తిగారు, కంభం
,, బొంతా సత్యనారాయణ, సోదరులు, తెనాలి.
,, వేజళ్ల రాఘవయ్యచౌదరీగారు, జూపూడి.
,, కలగర నాగభూషణచౌదరీగారు, ఏలూరు

### పోషకులు

శ్రీ ప్రభల వీరరాఘవులుగారు, తెనాలి.
,, నేతి హరినారాయణగారు, తెనాలి.
,, పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, చావలి.
,, త్రిపురమల్లు శ్రీరాములుగారు, తెనాలి.
,, ఘట్టి జగన్నాథంగారు, తెనాలి.
,, దుగ్గిరాల సూర్యనారాయణమూర్తిగారు, తెనాలి.
,, పులిపాటి లక్ష్మీనారాయణగారు, తెనాలి.
,, దేవభక్తుని రత్నయ్యగారు, తెనాలి.
,, పరిమి వెంకట సుబ్బారావుగారు ,,
,, గట్టి లక్ష్మీ నరసింహ శాస్త్రిగారు ,,
,, జయంతి బుచ్చిరామయ్య శర్మ గారు ముక్త్యేశ్వరము
,, పోలిశెట్టి సోమసుందరంగారు, గుంటూరు.

## సభ్యులు

శ్రీ కోటంరాజు కృష్ణారావు గారు, తెనాలి.
,, యాబలూరి ఆదినారాయణశర్మ, తెనాలి
,, ఖండ్రిక సాంబయ్య. , తెనాలి.
,, విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, తెనాలి.
,, వెంపటి సూర్యనారాయణగారు, ,,
,, ముక్కామల వెంకటాచలపతిరావుగారు, తెనాలి.
,, ఎనమంట ఎచ్చయ్యగారు, ఇంకొలు.
,, ఈదర సూరయ్యగారు, అయితానగరం.
,, ఇనుకపల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, గార్లపాడు.
,, కోగంట తిరుపతయ్యగారు, తెనాలి.
,, గాడేపల్లి వెంకటసుబ్బారావుగారు, తెనాలి.
,, మట్టిగుంట వీరభద్రరావుగారు, తెనాలి.
,, సిరిపురపు శ్రీరాములుగారు, ,,
,, దోనేపూడి సుబ్రహ్మణ్యముగారు, ,,
,, బలిజేపల్లి చలపతిరావుగారు, ,,
,, అన్నదానం శివరామమూర్తిగారు, ,,
,, పత్రి సూర్యనారాయణగారు, ,,
,, మాదిరాజు రామదాసుగారు, ,,
,, అన్నంరాజు మాధవరావుగారు, ,,
,, ముదిగొండ మృత్యుంజయుడుగారు, ,,
,, ధారా సీతారామకృష్ణయ్యగారు, ,,
,, పన్నాల లక్ష్మీనరసింహముగారు, గుంటూరు.
,, గొర్తి పళ్ళయ్యపంతులుగారు, గంగలకుర్రు (అగ్రహారం)
,, ఉపద్రష్ట వెంకట్రావుగారు, బిలాసపూర్.
,, యణ్. వి. వెంకటరమణయ్యగారు, మైసూరు.
,, తాడేపల్లి కేశవశాస్త్రిగారు, తెనాలి.
,, గవిని శాయన్నగారు, జంపని.
,, రామచంద్రుని నరసింహారావుగారు, తెనాలి.
,, కాజ వెంకట జగన్నాథరావు గారు ,,
,, ప్రొప్రైటర్సు సారథిప్రెస్ ,,
,, పుచ్చా శివరామకృష్ణయ్యగారు బందరు
,, పిసిపాటి సత్యనారాయణ, రేపల్లె

శ్రీ మద్దింశెట్టి బ్రహ్మయ్యగారు అయినవిల్లి
,, అల్లవరపు అన్నప్పగారు, ముక్తేశ్వరం
,, కోడూరి సుబ్బారావుగారు, ,, ,,
,, వెదుళ్ళపల్లి సత్యనారాయణమూర్తిగారు, కొత్తపూరు (జగన్నాథపురం)
,, అంకం బ్రాహ్మడుగారు, తొత్తరమూడి
,, సలాది బాపయ్యగారు, అనాతవరం
,, మంథా సుబ్బారావుగారు, అమలాపురం
,, యం. వి. సుబ్బారావుగారు. ,, ,,
,, తాతా కామేశ్వరశర్మగారు, గంగలకుఱ్ఱు (అగ్రహారం)
,, బులుసు పాపయ్యశాస్త్రిగారు, రాజమండ్రి
,, బులుసు సత్యనారాయణగారు ,, ,,
,, శ్రీవాద రామయ్యగారు, కాకినాడ
,, బులుసు వేంకటేశ్వర్లుగారు, ,, ,,
,, చెరువు శివరామకృష్ణశాస్త్రి గారు, విజయవాడ
,, యన్. శివరామకృష్ణ , తెనాలి

---

* రూపాయిలోపు ఆర్డరులు వి. పి. గా పంపబడవు.

5 రూపాయలనుండి ఆర్డర్లకు పోస్టుఖర్చులు ఉచితము

## 1947 సం. ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | భగవత్ప్రాప్త్యుపాయములు | 0- 4-0 |
| 2. | పరమదాసు కీర్తనలు | 0-10 |
| 3. | హరినామ మహిమా శతకము | 0- |
| 4. | సప్త మహావ్రతములు | 0 |
| 5. | ఈశ్వర సాక్షాత్కారము-నామజపము | [illegible] |
| 6. | శ్రీ సీతారామ శతకము | 0- 2 |
| 7. | [illegible] | 0-12 |
| 8. | భాగవత కథ ( త్రివర్ణ సాదాచిత్రములు ) | 2- 0- |
| 9. | శ్రీ త్రిపురాంతకేశ్వర శతకము | 0- 4 |

## 1948 సం. ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ త్యాగరాజ చరిత్ర | 0- 4 |
| 2. | పరమ సాధన | 0-12 |
| 3. | శ్రీ కాళహస్తీశ్వర శతకము | 0- 8 |
| 4. | ఆశ్వీన మాహాత్మ్యము | 2- 0 |
| 5. | భారతీయ తత్త్వ శాస్త్రము | 2- [illegible] |

## 1949 సం. ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | శ్రీరామ పూజావిధానము | 0- 1- |
| 2. | బదరీయాత్ర (సచిత్రము) | 1-0 |
| 3. | కల్యాణ కుంజము | 1-4 |
| 4. | సిద్ధాంత కల్పవల్లి | 1-0 |

రాబోవునవి :—

1. అష్టాదశశ్లోకి గీత. 2. మానవ ధర్మము. 3. జడభరతి